Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 189 | హైదరాబాద్ | మంగళవారం 02 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను

PRAJA TELEVISION
The People's Favour

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

మా యూట్యూబ్ చానల్‌ను
సపోర్ట్ చేయండి
8309979541

సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా టెలివిజన్
తాజా వార్తలు, అప్‌డేట్,
లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్

సంపుటి : 26 | సంచిక : 189 | హైదరాబాద్ | మంగళవారం 02 జూన్ 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR



## ఈహెచ్ఎస్ చందా చట్టవిరుద్ధం

### విధివిధానాలు లేకుండానే కోత పెడితే ఎలా

- తిరిగి ఖాతాల్లో జమ చేయాలి
- టీఎస్పీటీఏ కరీంనగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహమ్మద్ ఖాలీలోద్దీన్, టి.శ్రీనివాస్

(ప్రజాతీర్పు ప్రతినిధి, కరీంనగర్)

ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్)పై ఎలాంటి విధివిధానాలు రూపొందించకుండానే, ఆదేశాలు జారీ చేయకుండా మే నెల జీతాల నుంచి నెలసరి చందా మినహాయించడం చట్ట విరుద్ధం అని, తక్షణమే దానిని ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టీఎస్పీటీఏ)

- మిగతా 2వ పేజీలో



### ఆదిలాబాద్ గూడాల్లో

# గుడిసెలు ఉండొద్దు!

## తుమ్మిడిహట్టి కోసం ఎవరినైనా ఎదుర్కొంటా

- రైతుల కోసం వెనక్కి తగ్గేదే లేదు
- ధాన్యం కొనుగోళ్లపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బాధ్యత తీసుకోవాలి
- లేదంటే జూన్ 15 తర్వాత కార్యాచరణ
- తడిసిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది
- ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి

కుమ్రంభీం ఆసిఫాబాద్, జూన్ 1 (ప్రజాతీర్పు):

తుమ్మిడిహట్టి ప్రాజెక్టు నిర్మాణం, రైతుల ప్రయోజనాలు, ఆదివాసీల సంక్షేమం విషయంలో ఎవరినీ లెక్కచేయబోనని.. 'ఐ డోంట్ కేర్' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రైతులకు సాగునీరు అందించడం, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సోమవారం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద

- మిగతా 2వ పేజీలో

తుమ్మిడిహట్టి ప్రాజెక్టుపై మహారాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రైతుల ఆవేదన ఉప్పెనగా మారుతుంది. పోలవరం కోసం ఏడు మండలాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రైతుల కోసం అవసరమైన భూమిని ఇప్పించలేదా?. రైతుల ప్రయోజనాల కోసం ఎవరినైనా ప్రశ్నిస్తాను. ప్రధాని మోదీ అయినా, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అయినా ఐ డోంట్ కేర్.

- సీఎం రేవంత్‌రెడ్డి



## 12 ఏళ్ల పాలనపై ప్రజల్లోకి బీజేపీ!

- 7 నుంచి నెల పాటు దేశవ్యాప్త ప్రచారానికి ప్రణాళిక
- కార్యక్రమాలపై పార్టీ నేతలతో బీజేపీ చీఫ్ భేటీలు
- రాజ్యసభ అభ్యర్థిత్వాలపై అభిప్రాయ సేకరణ

న్యూఢిల్లీ: కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా నెల రోజుల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టేందుకు బీజేపీ కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ నెల 7వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్డీఏ తరఫున వరుసగా అత్యధిక కాలం పదవిలో కొనసాగిన ప్రధానిగా నిలవనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన నాయకత్వం, ప్రభుత్వ విజయాలు,

- మిగతా 2వ పేజీలో



## మళ్లీ ఉద్రిక్తం

- ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడి
- కువైట్‌పై ఇరాన్ క్షిపణుల వర్షం

దుబాయ్: పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తత తలెత్తింది. ఇరాన్‌లోని రాడార్, డ్రోన్ కేంద్రాలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. ప్రతిగా కువైట్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణులతో విరుచుకుపడింది. అయితే ఈ దాడులను అడ్డుకున్నామని రెండు దేశాలు ప్రకటించుకున్నాయి. మరోవైపు ఇరాక్‌వద్ద రవాణా నౌకపై దాడి జరిగింది. అటు ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య తీవ్ర ఘర్షణలు జరుగుతున్నాయి. తాత్కాలిక కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ తరచూ ఇలా దాడులు జరుగుతుండటంతో చర్చలు, ఒప్పందంపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి. లెబనాన్‌పై దాడులు కొనసాగితే

- మిగతా 2వ పేజీలో

## జేఈఈ అడ్వాన్స్‌డ్.. టాప్‌టెన్‌లో నలుగురు

### జేఈఈ అడ్వాన్స్‌డ్‌లోనూ తెలుగు విద్యార్థుల దూకుడు

- 2 వేల లోపు ర్యాంకుల్లో 284 మంది
- వంద పర్సంటైల్‌లోనూ మెజారిటీ
- జాతీయ టాపర్ ఢిల్లీ విద్యార్థి శుభమ్ కుమార్.. నేటి నుంచి జోసా కౌన్సెలింగ్‌కు రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, జూన్ 02 (ప్రజాతీర్పు):

దేశవ్యాప్తంగా ఐఐటీల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షల్లో తెలుగు విద్యార్థులు దూకుడు ప్రదర్శించారు. మొదటి పది ర్యాంకుల్లో మద్రాస్ జోన్ పరిధిలో రాసిన ముగ్గురు, బాంబే జోన్ నుంచి రాసిన మరొకరు... మొత్తంగా నలుగురు టాప్--10లో విజేతలుగా నిలిచారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన మోహిత్ శేఖర్ శుక్లా (319 మార్కులు) 4వ స్థానం, కూచి సందీప్ (విశాఖ) (318 మార్కులు) 5వ స్థానం, మేడిశెట్టి నాగ సహర్ష (312 మార్కులు) 9వ స్థానం

- మిగతా 2వ పేజీలో





సామాన్యుడు బతికే పరిస్థితి లేకుండా పోతోంది. పెరుగుతున్న ధరలతో బడ్జెట్ పద్మనాభంలా.. చాలీ చాలనీ జీతాలను కుటుంబాలను నెట్టుకువస్తున్న జనం నెత్తిన మరోసారి ధరల భారం పడింది. మరోసారి కమర్షియల్ గ్యాస్ ధర పెంచడంతో సామాన్యుడు విలవిల్లాడాల్సిన పరిస్థితి. పశ్చిమాసియా సంక్షోభం ప్రారంభమైన దగ్గర నుంచి మన దేశంలో గ్యాస్ సిలిండర్ ధర, మరీ ముఖ్యంగా రెస్టారెంట్లు, హోటళ్లు వంటి వాటికి వినియోగించే వాణిజ్య (కమర్షియల్) సిలిండర్ ధర పెరుగుతూనే ఉంది.

## జనం నెత్తిపై మరోసారి గ్యాస్ బండ




- కమర్షియల్ సిలిండర్ ధరల పెంపు
- రూ. 3 వేలకు పైగానే చేరుకున్న ధర
- మూతపడుతున్న హెూటళ్లు

2లో



### జేబు దొంగలున్నారు జాగ్రత్త!

#### సీబీఎస్ఈలో కాచుకున్నారు

- బోర్డులో లోపాలు జరిగినా బిల్లు విద్యార్థులకే
- ప్రధాని మోదీకి మామిడి పండ్ల గురించి మాట్లాడే తీరిక ఉంది..
- బోర్డు తప్పుల గురించి మాట్లాడే తీరిక మాత్రం లేదు..
- 'ఎక్స్' వేదికగా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ చురకలు

## రేవంత్ స్మార్ట్ వ్యూహం!

### డేరింగ్ సవాల్‌ను స్వీకరించేనా?

- బీఆర్ఎస్ ఇరకాటంలో పెట్టేయత్నం.. రైతుపై భారం వేసేందుకు కాదంటున్న సీఎం
- డిస్కమ్‌లపై భారం తగ్గించేందుకే.. రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన వైనం

సీఎం రేవంత్‌రెడ్డి సరికొత్త వ్యూహాలతో ముందుకు సాగుతున్నారు. విపక్షాలను ఇరకాటంలో పెట్టే విధంగా సవాళ్లు విసురుతున్నారు. రైతు డిస్కం విషయంలో.. వ్యవసాయ మోటర్లకు మీటర్ల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలకు గట్టి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని.. పెట్టకపోతే బీఆర్ఎస్ పోటీ చేయకుండా ఉంటుందా అని ఆయన సవాల్ చేస్తున్నారు.



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ఇది ప్రస్తుత రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా విషయంలో రేవంత్ రెడ్డి సర్కార్ సరికొత్త వ్యూహంతో ముందుకు వెళ్తోంది. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టడం లేదు. కానీ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లకు పెడుతున్నారు. మేము రైతులకు మీటర్లు పెడితే వచ్చే ఎన్నికల్లో పోటీ చేయం.. ఒకవేళ పెట్టకుండా ఉచిత విద్యుత్ ఇస్తే మీరు రాజకీయాల నుంచి

- మిగతా 2వ పేజీలో

# జేబు దొంగలున్నారు జాగ్రత్త!

న్యూఢిల్లీ, జూన్ 1: 'జేబుదొంగలు ఉన్నా రు జాగ్రత్త. వారంతా సీబీఎస్ఈ కార్యాలయంలో కాచుకుని కూర్చున్నారు. బోర్డులో లోపాలు జరిగితే మీ జేబుకు చిల్లు పెడతారు. మీకు బిల్లు అంటగడతారు. డిజిటల్ స్కాన్ కాపీ కావాలంటే ఒక సబ్జెక్ట్‌కు రూ. 100, ఒక పేపర్ రీటోటలింగ్‌కు రూ.100, రీవాల్యుయేషన్‌లో ఒక ప్రశ్నకు రూ.25 చొప్పున వసూలు చేస్తారు. అలా.. మొత్తం గా ఒక విద్యార్థి తన జవాబుపత్రాన్ని సరిగా దిద్దించుకోవాలంటే రూ.2,000 చెల్లించాలి. దేశవ్యాప్తంగా 4 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుంటే, బోర్డు ఎంతమొత్తంలో సొమ్ము దండుకుంటుందో అర్థం చేసుకోవచ్చు' అంటూ ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సోమవారం 'ఎక్స్' వేదికగా విమర్శనాస్త్రాలు సంధించారు. మూల్యాంకన ప్రక్రియలో చోటుచేసుకున్న లోపాలు సీబీఎస్ఈకు దోపిడీకి ఉపయోగపడుతున్నాయని దుమ్మెత్తిపోశారు. టెండర్ నిబంధ నలను మార్చి ఒక ప్రైవేట్ విద్యా టెక్ సంస్థ కు లబ్ధి చేకూర్చారని ఆరోపించారు. జవాబు పత్రాలను స్కాన్ చేసేందుకు ప్రొఫెషనల్ స్కానర్లకు బదులుగా మొబైల్ ఫోన్లు వాడారని తెలిపారు. దీనివల్ల 18.5 లక్షల మంది విద్యార్థుల జీవితాలు ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లోపా లను మొదట నిరాకరించిన సీబీఎస్ఈ ఆ తర్వాత అంగీకరించిందని పేర్కొన్నారు. సదరు ప్రైవేట్ సంస్థపై టెండర్ నిబంధనల ప్రకారం జరిమానా విధించేందుకు సీబీఎస్ సిద్ధమవుతున్నట్లు తెలిసిందన్నారు. బోర్డు చేసిన తప్పులకు విద్యార్థులు మూల్యం చెల్లించాల్సి రావడం బాధాకరమని పేర్కొన్నారు. అయినా.. కేంద్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని, మామిడి పండ్ల గురించి మాట్లాడే ప్రధాని మోదీకి సీబీఎస్ఈ లోపాలపై మాట్లాడే తీరిక లేదని దు య్యబట్టారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# రేవంత్ స్మార్ట్ వ్యూహం!

(మొదటి పేజీ తరువాయి)

తప్పుకుంటారా అంటూ ముఖ్యమంత్రి విసిరిన సవాల్ ఇప్పుడు రాజకీయాల్లో హాట్ టాపిక్ అయ్యింది. ట్రాన్స్‌ఫార్మర్లకు మీటర్లు పెట్టేది విద్యుత్ వినియోగాన్ని లెక్కకట్టి రైతులపై భారం వేయడానికి కాదు, వ్యవస్థలో ఉన్న లొసుగులను అరికట్టడానికేనని ప్రభుత్వం వాదిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నష్టాలు సుమారు 20 శాతం వరకు ఉన్నాయి. ఒక ట్రాన్స్‌ఫార్మర్ కింద పది వ్యవసాయ మోటర్లు ఉంటే, సగటున రోజుకు ఎన్ని గంటలు నడుస్తాయి, ఎంత విద్యుత్ ఖర్చు కావాలి అనే దానికి ఖచ్చితమైన లెక్క ఉండాలి. ఉదాహరణకు, ఐదు హార్స్ పవర్ల మోటర్లు పది ఉంటే రోజుకు 90 నుంచి 100 గంటల వినియోగం జరగాలి. కానీ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మీటర్ పెట్టి చూసినప్పుడు అంతకంటే ఎక్కువ విద్యుత్ ఖర్చవుతుంటే.. అక్కడ వ్యవసాయేతర అవసరాలకు విద్యుత్ దొంగతనం జరుగుతోందని అర్థం. రైతు పేరుతో పరిశ్రమలకో లేదా ఇతర వ్యాపారాలకో విద్యుత్ మళ్లించడాన్ని అడ్డుకోవడమే ఈ డిటిఆర్ మీటరింగ్ ప్రధాన ఉద్దేశం. దీనివల్ల డిస్కమ్‌లపై పడుతున్న అదనపు ఆర్థిక భారం తగ్గడమే కాకుండా, రైతులకు నాణ్యమైన వోల్టేజీ అందుతుంది. మరోవైపు బీఆర్ఎస్ నేతలు మాత్రం ఈ రైతు డిస్కమ్ ఏర్పాటును మరియు మీటర్ల ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. డిస్కమ్ విడగొట్టడం వల్ల రైతులకు స్థానిక అధికారుల నుంచి సేవలు అందవని, ఇది ప్రైవేటీకరణకు తొలి అడుగు అని వారు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర విద్యుత్ సంస్థల నష్టాలు రూ. 69,741 కోట్లకు చేరడంతో, ఇలాంటి వ్యవస్థాగత మార్పులు తప్పవని ప్రభుత్వం భావిస్తోంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ఈ స్మార్ట్ వ్యూహం సత్ఫలితాలనిస్తే, విద్యుత్ చోరీ తగ్గి ఖజానాకు ఆదా అవుతుంది. అదే సమయంలో రైతులకు నాణ్యమైన కరెంటు అందుతుంది. అయితే, రైతుల్లో నెలకొన్న మీటర్ భయాన్ని తొలగించడంలో ప్రభుత్వం ఎంతవరకు సఫలమవుతుందనేది చూడాలి.

# ఈహెచ్ఎస్ చందా చట్టవిరుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్ జిల్లా అధ్యక్షా, ప్రధాన కార్యదర్శులు మహ్మద్ ఖలీలొద్దీన్, టి. శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆస్పత్రులతో చర్చలు కూడా జరగకుండా మే నెల వేతనాల్లో 1.5 శాతం కోత ఎలా విధిస్తారని ప్రశ్నించారు. ఉద్యోగుల నుంచి చందా వసూలు చేసే విధానాన్ని తాము అంగీకరించేది లేదని వారు స్పష్టం చేశారు. సర్వీసు నిబంధనల ప్రకారం ఉద్యోగులకు ఆరోగ్య రక్షణ కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక బాధ్యత అని, దానిని పాటించకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని, ప్రభుత్వం తక్షణమే మే నెల జీతాల నుంచి మినహాయించిన చందాను తిరిగి ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే న్యాయస్థానంలో ప్రభుత్వ చర్యను సవాల్ చేస్తామని వారు హెచ్చరించారు. పథకం అమలులో పారదర్శకతతో వ్యవహరించాలని, ఉద్యోగుల.. పెన్షనర్ల కుటుంబ సభ్యుల వివరాలు ఐఎఫ్ఎంఐఎస్ వైబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని గడువు విధించి, మే 30 వరకు వైబ్‌సైట్‌లో మార్పులు చేస్తూనే ఉన్నారని టీఎస్పీటీఏ కరీంనగర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మహ్మఖలీలొద్దీన్, టి. శ్రీనివాస్ పేర్కొన్నారు.

# జనం నెత్తిపై మరోసారి గ్యాస్ బండ

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)

ఈ క్రమంలో తాజాగా జూన్ నెల ప్రారంభంలోనే మరోసారి వాణిజ్య సిలిండర్ ధర పెరిగింది. ఇప్పటికే ఇంధన, రవాణా ఖర్చుల పెరుగుదలతో సతమతమవుతున్న వ్యాపారాలకు.. గ్యాస్ సిలిండర్ ధర పెరగడం మరింత ఇబ్బందికరంగా మారింది. దీనితో పాటు 5 కిలోల ఫ్రీ ట్రేడ్ ఎల్‌పీజీ (ఖీూ) సిలిండర్ల ధరలు కూడా రూ. 11 పెరిగాయి. ఢిల్లీలో ఇప్పుడు వీటి ధర రూ. 821.50 గా ఉంటుంది. అయితే, గృహ అవసరాలకు ఉపయోగించే (డొమెస్టిక్) ఎల్‌పీజీ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 42 పెరిగింది. దీంతో జూన్ 1 నుంచి దీని రిటైల్ ధర రూ. 3,113.50 కి చేరింది. కోల్‌కతాలో ఈ పెంపు మరింత ఎక్కువగా రూ. 53.50 గా ఉంది, అక్కడ సిలిండర్ ధర రూ. 3,255.50 కి పెరిగింది. ఈ ఏడాది ప్రారంభం నుండి వాణిజ్య ఎల్‌పీజీ ధరలు విపరీతంగా పెరిగాయి. జనవరిలో ఢిల్లీలో 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధర రూ. 1,691.50 గా ఉండేది. ఆ తర్వాతి నెలల్లో వరుసగా జరిగిన ధరల సవరణలతో ఇప్పుడు ఆ ధర ఏకంగా రూ. 3,113.50 కి చేరుకుంది. మొత్తంగా చూసుకుంటే కేవలం ఐదు నెలల వ్యవధిలోనే వాణిజ్య ఎల్‌పీజీ ఖర్చులు దాదాపు రెట్టింపు అయ్యాయి.

**ఇంధన ధరలదీ అదే బాట..**

ఎల్‌పీజీ ధర పెంచడానికి కొన్ని రోజుల ముందే ఇతర ఇంధన ధరలు కూడా పెరిగాయి. ఢిల్లీ, దాని పరిసర నగరాల్లో సీఎన్జీ ధరలు కేజీకి రూ. 2 పెరిగాయి. ఈ తాజా సవరణతో సీఎన్జీ ధర కేజీ రూ. 83.09 కి చేరింది. గడిచిన రెండు వారాల లోపే ఇలా ధర పెరగడం ఇది నాలుగవ సారి. అలానే గత కొన్ని వారాలుగా పెట్రోల్, డీజిల్ ధరలు కూడా పెరిగాయి. పలు విడతల్లో పెట్రోల్ ధర లీటరుకు రూ. 7.35, డీజిల్ ధరలు లీటరుకు రూ. 7.53 చొప్పున పెరిగాయి.

**మూతపడుతున్న హొటళ్లు**

కమర్షియల్ సిలిండర్ల ధరలు పెరుగుతుండటంతో చిన్న హొటళ్లు మూతపడుతున్నాయి. కొందరు డొమెస్టిక్ గ్యాస్ వినియోగిస్తున్నా.. తనిఖీలు పెరడగంతో కమర్షియల్ సిలిండర్లను వినియోగించకతప్పని పరిస్థితి. ఈ క్రమంలో చాలామంది చిన్నా.. పెద్ద హొటళ్ల యజమానులు కరెంట్ స్టౌలు, కట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. గ్యాస్ ఎక్కువగా అవసరమయ్యే వంటలను తమ మెనూ నుంచి తీసి వేస్తున్నారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్.. టాప్‌టెన్‌లో నలుగురు

(మొదటి పేజీ తరువాయి)

పొందారు. ఐఐటీ--బాంబే నుంచి పరీక్ష రాసిన మరో తెలుగు విద్యార్థి జయకృష్ణ శ్రీనివాస్ 6వ ర్యాంకు సాధించారు. ఐఐటీ ఢిల్లీ జోన్‌కు చెందిన శుభమ్ కుమార్ 360 మార్కులకు 330 సాధించి ఆలిండియా టాపర్‌గా నిలిచాడు. బాలికల విభాగంలో ఐఐటీ ఢిల్లీకే చెందిన అరోహి దేశ్‌పాండే జాతీయ టాపర్‌గా చోటు దక్కించుకుంది. అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలను అధికారులు సోమవారం విడుదల చేశారు. దేశంలో 23 ఐఐటీల్లో బీటెక్‌లో ప్రవేశానికి ఐఐటీ--రూర్కీ మే 17న దేశవ్యాప్తంగా జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష నిర్వహించింది. జేఈఈ మెయిన్‌లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా 2.5 లక్షల మందిని అడ్వాన్స్‌డ్‌కు ఎంపిక చేశారు. వీరిలో బీటెక్, బీఆర్క్ రెండు పేపర్లకు కలిపి 1,87,389 మంది అడ్వాన్స్‌డ్ రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. 1,79,694 మంది పరీక్షకు హాజరయ్యారు. మొత్తంగా 56,880 మంది అడ్వాన్స్‌డ్‌లో అర్హత సాధించారు. బాలురులో 46,773 మంది అర్హత సాధిస్తే, బాలికల్లో 10,107 మంది అర్హత సాధించారు. ట్రాన్స్‌జెండర్ ఒకరు పరీక్ష రాయగా, అర్హత పొందలేదు.

**మనోళ్లలో 10 మందికి 100 పర్సంటైల్**

తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల్లో ఓబీసీ--ఎన్‌సీఎల్--పీడబ్ల్యూడీ విభాగంలో ఐఐటీ మద్రాస్ జోన్‌కు చెందిన నానాల నాగచైతన్య, జనరల్ ఈడబ్ల్యూఎస్‌లో బి.జయకృష్ణ శ్రీనివాస్ టాపర్లుగా నిలిచారు. మద్రాస్ జోన్ నుంచి వెల్దుర్తి హర్షిత్ 15వ ర్యాంక్, భువనేశ్వర్ జోన్ నుంచి రెడ్డి సాయిసాహితి 230 ర్యాంక్ పొందారు. జాతీయ స్థాయిలో 26 మందికి వంద పర్సంటైల్ రాగా.. వారిలో తెలుగు తేజాలు 10 మంది ఉన్నారు. 2 వేల లోపు ర్యాంకులు దక్కించుకున్న వారిలో 284 మంది మంది తెలుగువారే. 100 పర్సంటైల్ వచ్చిన వారిలో తెలుగు విద్యార్థులు మంథా శివ కామేశ్, దొరనాల భవితేశ్‌రెడ్డి, సాయి రిత్విక్ రెడ్డి, వివాన్ శరద్ మహేశ్వరి, రిషి ప్రేమ్‌నాథ్, జొన్నల రోషన్ మణిదీప్‌రెడ్డి, నరేంద్రబాబుగారి మహిత్, తుంగా దుర్గా సుప్రభాత్, పసల మోహిత్, బిజ్జం వెంకట చంద్రశేఖర్‌రెడ్డి ఉన్నారు.

**అత్యధికంగా ఐఐటీ--బాంబే నుంచి..**

జోన్ల వారీగా చూస్తే ఐఐటీ బాంబే నుంచి అత్యధికంగా 12,389 మంది అర్హత సాధించారు. ఆ తర్వాత ఐఐటీ మద్రాస్ 14,294, ఐఐటీ ఢిల్లీ 10,697, ఐఐటీ రూర్కీ 5,637, ఐఐటీ కాన్పూర్ 5,552, ఐఐటీ భువనేశ్వర్ 5,428, ఐఐటీ గౌహతి 2,883 మంది ఉన్నారు. టాప్--100లో ఐఐటీ మద్రాస్ నుంచి 35 మంది, ఢిల్లీ 29, బాంబే 23, రూర్కీ నుంచి 9 మంది, కాన్పూర్ నుంచి ముగ్గురు, భువనేశ్వర్ నుంచి ఒకరు ఉన్నారు. టాప్--100లో దాదాపు 30 మంది తెలుగు విద్యార్థులు వివిధ జోన్లలో మంచి ర్యాంకులు సాధించారు. జూన్ 2 నుంచి జోసా కౌన్సెలింగ్‌కు రిజిస్ట్రేషన్లు ప్రారంభం కానున్నాయి.

# ఆదిలాబాద్ గూడాల్లో గుడిసెలు ఉండొద్దు!

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహించిన 'ప్రజాపాలన ప్రగతి బాట' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పోరాటాల పురిటిగడ్డ అని, జల్-జంగల్-జమీన్ నినాదంతో అమరవీరుడు కుమ్రం భీం చేసిన పోరాటం దేశానికి ఆదర్శంగా నిలిచిందని సీఎం అన్నారు. అమరవీరుల సాక్షిగా ఆదివాసీల సంక్షేమం, ఆదిలాబాద్ అభివృద్ధి బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశా రు. ప్రజాపాలన ప్రగతి కార్యక్రమం ద్వారా అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతి గిరిజన గూడెంలో పక్కా ఇళ్లు నిర్మించాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్న రేవంత్‌రెడ్డి.. గుడిసెలు లేని ఆదిలాబాద్‌ను చూడడమే తమ లక్ష్యమన్నారు.

**రెండో విడతలో 2.50 లక్షల ఇండ్లు**

పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమ లు చేస్తున్నామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడంతో పాటు ఐటీడీఏ ప్రాంతాలకు అదనంగా 21 వేల ఇండ్లు మంజూరుచేసినట్లు వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతలో 1.20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించామని, రెండో విడతలో మరో 2.50 లక్షల ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని చెప్పారు. సెప్టెంబర్ 17 నాటికి మరో లక్ష ఇండ్ల గృహప్రవేశాలు నిర్వహించనున్నట్లు సీఎం వెల్లడించారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేస్తామని, అర్హులైన ఆదివాసీలందరికీ ఇండ్లు అందించే వరకు ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు. గూడాల్లో పర్యటించి గుడిసెలను గుర్తించి అర్హుల జాబితాలను సిద్ధంచేయాలని ఎమ్మెల్యేలకు సూచించారు.

**కాళేశ్వరంతో ఆదిలాబాద్‌కు ప్రయోజనం దక్కలేదు**

తుమ్మిడిహట్టి ప్రాజెక్టు అంశాన్ని ప్రస్తావిస్తూ, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల ఆదిలాబాద్ జిల్లాకు ఆశించిన ప్రయోజనం దక్కలేదని సీఎం విమర్శించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు ద్వారా రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్నదే ప్రభుత్వ సంకల్ప మని తెలిపారు. ఇందుకోసం మహారాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖ రాసినా స్పందన రాలేదని పేర్కొన్నారు. తెలంగాణ రైతుల అవసరాలను గుర్తించి మహారాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని కోరారు. మహారాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే రైతుల ఆవేదన ఉప్పెనలా మారుతుందని రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఈ విషయంలో ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి తెలంగాణ రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. 'పోలవరం కోసం ఏడు మండలాలు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రైతుల కోసం అవసరమైన భూ మిని ఇప్పించలేదా?' అని ఆయన ప్రశ్నించారు. రైతుల ప్రయోజనాల కోసం అవసర మైతే ఎవరినైనా ప్రశ్నిస్తానని, మోదీ అయి నా, కిషన్‌రెడ్డి అయినా లెక్కచేయనని సీఎం అన్నారు. తనకు రైతుల ప్రయోజనాలే ము ఖ్యమన్నారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం ఎంత దూరమైనా వెళ్తామని స్పష్టం చేశారు.

**కేంద్రం ముందుకు రావడం లేదు**

ధాన్యం కొనుగోలు అంశంపై కూడా కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని సీఎం విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం 65 లక్షల క్వింటాళ్లకు పైగా ధాన్యాన్ని సేకరించినప్పటికీ, కేంద్రం కొనుగోలు ప్రక్రియలో ముందుకు రావడం లేదని ఆరోపించారు. కనీస మద్దతు ధర ప్రకటించిన కేంద్రం కొనుగోలు బాధ్యత నుంచి తప్పించుకోకూడదన్నారు. కిషన్‌రెడ్డి కేంద్రంతో మాట్లాడి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఈ విషయంలో స్పందన లేకపోతే జూన్ 15 తర్వాత కార్యాచరణ ప్రకటిస్తామని సీఎం హెచ్చరించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆందోళన చెందవద్దని సూచించారు. తడిసిన ధాన్యం తో సహా ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేకానంద, సీతక్క, ఎమ్మెల్యేలు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, కోవ లక్ష్మి, పాల్వాయి హరీష్‌బాబు, ఎంపీలు గడ్డం వంశీకృష్ణ, నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్, కలెక్టర్ హరిత, ఎస్పీలు నితికా పంత్, అఖిల్ మహాజన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**కష్టాలు తీర్చుతున్న ప్రభుత్వం: పొంగులేటి**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో పేదవాడి కష్టాలు తీర్చేం దుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని ప్రతి నియోజకవర్గానికి వెయ్యి ఇండ్లు కేటాయించి ప్రతి ఆదివాసి గ్రామం, గూడాలలో అర్హులకు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. లక్ష 20 వేల ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందని, ఇండ్ల కేటాయింపులో ఎలాంటి బేధాలు లేకుండా అర్హులైన నిరుపేదలకు కేటాయించి వారి ఆత్మ గౌరవాన్ని కాపాడతామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా ఉన్న ఇండ్లను గుర్తించి పూర్తిచేసే విధంగా 2వ విడత ఇందిరమ్మ ఇండ్లపథకంలో ఇంటి నిర్మాణ పరిస్థి తిని బట్టి నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పేదవాడి భద్రత- భరోసా ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

# 12 ఏళ్ల పాలనపై ప్రజల్లోకి బీజేపీ!

(మొదటి పేజీ తరువాయి)

అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నిర్ణయించింది. 'విశ్వాసం--అభివృద్ధి--ప్రజా సంక్షేమం'నినాదంతో జూన్ 7 నుంచి 21 వరకు ప్రత్యేక కార్యక్రమాలు కొనసాగనున్నాయి. జూన్ 8 నుంచి 14వ తేదీ వరకు 'ప్రగతి పథ యాత్ర'లు, 'వికసిత్ భారత్ సంకల్ప్'సదస్సులు నిర్వహించనున్నారు. కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర మంత్రులు, పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయి పదాధికారులు ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 12 ఏళ్ల మోదీ పాలన ప్రచార అంశాలతో పాటు, సంస్థాగతంగా పార్టీ నిర్మాణం, కొత్త వారికి అవకాశాలు, రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక అంశాలపై జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సోమవారం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు, ఇతర సీనియర్ నాయకులతో పార్టీ కేంద్ర కార్యాలయంలో కీలక భేటీ నిర్వహించారు. ఇందులో పార్టీ ప్రచార కార్యక్రమాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**సీనియర్ నేతలతో ప్రత్యేక బృందాలు**

ప్రచారంలో భాగంగా ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో అమలైన ప్రధాన మౌలిక వసతుల ప్రాజెక్టులు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు పార్టీ నేతలు వివిధ ప్రాజెక్టు ప్రాంతాలను సందర్శించనున్నారు. పేదలు, వెనుకబడిన వర్గాల సంక్షేమం, రైతుల అభ్యున్నతి, మహిళా సాధికారత, దేశ సమగ్ర అభివృద్ధి వంటి అంశాలను ప్రధానంగా ప్రజల్లోకి తీసుకెళ్లనున్నారు ఇందుకోసం రాష్ట్ర స్థాయిలో ఐదు, జిల్లా స్థాయిలో నలుగురు సీనియర్ నాయకులతో ప్రత్యేక బృందాలను బీజేపీ ఏర్పాటు చేసింది. ప్రచార కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఎంపీ తన లోక్‌సభ నియోజకవర్గంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక రోజు, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ఒక రోజు పర్యటించనున్నారు. అలాగే వివిధ రంగాలకు చెందిన కనీసం 500 మంది ప్రముఖులను కలిసి ప్రభుత్వ విజయాలను వివరించే సమాచార పత్రాలను అందజేసి సన్మానించనున్నారు. ఆయుష్మాన్ భారత్, ఆయుష్మాన్ వాయ్ వందన, పీఎం సూర్య ఘర్, పీఎం స్వనిధి, లక్‌పతి దీదీ, వీబీ--జీ--రామ్ పథకాల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నారు. సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా వెయ్యికి పైగా ప్రాంతాల్లో శిక్షణ శిబిరాలు, నిపుణుల ఉపన్యాసాలు నిర్వహించనున్నట్లు పార్టీ తెలిపింది. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు ఈ ప్రచార కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

# మళ్లీ ఉద్రిక్తం



(మొదటి పేజీ తరువాయి)

కాల్పుల విరమణకు విఘాతం కలుగుతుందని, చర్చలను నిలిపేస్తామని ఇరాన్ హెచ్చరించింది. అయితే ఆ హెచ్చరికలను తాను లెక్కచేయబోనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌లోని గెరుక్, ఖెష్మ్ ద్వీపంపై శని, ఆదివారాల్లో అమెరికా వైమానిక దాడులు చేసింది. అక్కడి గగనతల రక్షణ వ్యవస్థలపై, గ్రౌండ్ కంట్రోల్ స్టేషన్‌పై, నౌకలపై దాడులు చేసేందుకు సిద్ధంగా ఉన్న రెండు డ్రోన్లపై దాడులు చేశామని అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. అంతర్జాతీయ జలాల్లో తిరుగుతున్న తమ ఎంక్యూ-1 డ్రోన్‌ను కూల్చివేయడంతోపాటు ఇరాన్ రెచ్చగొట్టే చర్యలకు ప్రతిగా ఈ దాడులు చేసినట్లు తెలిపింది. తమ టెలికమ్యూనికేషన్ వ్యవస్థపై అమెరికా దాడి చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. ఇరాన్ నుంచి సోమవారం ఉదయం దూసుకొచ్చిన డ్రోన్, క్షిపణిని అడ్డుకోవడానికి గగనతల రక్షణ వ్యవస్థను వినియోగించామని కువైట్ ప్రకటించింది. ఇరాన్ నుంచి వచ్చిన రెండు బాలిస్టిక్ క్షిపణులను కూల్చి వేశామని అమెరికా వెల్లడించింది. బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించిన ఒక వీడియో ఫుటేజ్‌ను ఇరాన్ విడుదల చేసింది. ఈ క్షిపణిపై మూసివేసిన హర్మూజ్ జల సంధి చిత్రం.. దానిపై గాయపడ్డ ట్రంప్ ఫొటోను ఉంచింది. 'ఈ ప్రాంతం నుంచి తుది అమెరికా సైనికుడు వెళ్లేవరకూ' అని క్యాప్షన్‌ను రాసింది. ఇరాన్ పోర్టులను దిగ్బంధనాన్ని దాటుకుని వచ్చిన గాంబియా రవాణా నౌక ఉమ్ ఖజర్ ఇంజిన్‌పై అమెరికా క్షిపణితో దాడి చేసింది. దీంతో భారీ శబ్దంతో అక్కడ పేలుడు సంభవించింది. అమెరికా తరచూ తన స్టాండ్‌ను మార్చుకుంటోందని ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బాఘే ఆరోపించారు. ఒప్పందంపై సోమవారం ఉదయం మరోసారి ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఒప్పందాన్ని ఇరాన్ కోరుకుంటోందని తెలిపారు. ఇది అమెరికాతోపాటు తమతో ఉన్న వారికి మంచిదని అభిప్రాయపడ్డారు. హర్మూజ్ నుంచి 3 వారాల్లో 70 నౌకలను పంపించామని అమెరికా వెల్లడించింది. ఆదివారం రాత్రి లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఆరుగురు మృతి చెందారు. ఇజ్రాయెల్ ఉత్తర ప్రాంతంపై రాకెట్లు, క్షిపణులతో హెజ్‌బొల్లా విరుచుకుపడింది.

**లెబనాన్‌పై దాడులు చేశారో..**

బీరుట్ దక్షిణ శివారు ప్రాంతాలను వదిలి వెళ్లాలని అక్కడి ప్రజలను సోమవారం ఇజ్రాయెల్ హెచ్చరించింది. దీంతో వేల మంది ఆ ప్రాంతాన్ని వదిలి వెళ్తున్నారు. అయితే లెబనాన్‌పై దాడి చేస్తే కాల్పుల విరమణకు విఘాతం కలుగుతుందని ఇరాన్ హెచ్చరించింది. కాల్పుల విరమణ అంటే అన్ని ప్రాంతాల్లో దాడులు ఆగాలని అర్థమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ స్పష్టం చేశారు. మరోవైపు అమెరికాతో పరోక్ష చర్చలను ఇరాన్ నిలిపేయవచ్చని ఇరాన్ వార్తా సంస్థ తస్నిమ్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాట్లాడారు. ఆ తర్వాత దాడుల ప్రణాళికను ఇజ్రాయెల్ ఉపసంహరించుకుంది. పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్‌తో అబ్బాస్ అరాగ్చీ చర్చలు జరిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించడానికి సాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఉల్లంఘనలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పాక్ విదేశాంగశాఖ వెల్లడించింది.

**ఇప్పటిదాకా 20 అమెరికా స్థావరాలు ధ్వంసం**

యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటిదాకా అమెరికాకు చెందిన 20 స్థావరాలను ఇరాన్ ధ్వంసం చేసింది. శాటిలైట్ చిత్రాల ద్వారా ఈ విషయం రూఢీ అయింది. ఈ స్థావరాలు సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్, కువైట్, జోర్డాన్, ఇరాక్, బహ్రెయిన్, ఒమన్ దేశాల్లో ఉన్నాయి. అమెరికాకు కోట్ల డాలర్ల నష్టం జరిగింది. మొత్తం 28 స్థావరాలపై ఇరాన్ దాడులు చేసిందని కొన్ని వర్గాలు వెల్లడిస్తున్నాయి. మరోవైపు తాము 13,000 ఇరాన్ లక్ష్యాలపై దాడులు చేశామని అమెరికా ప్రకటించింది.

**చర్చలు ఆగినా పట్టించుకోను: ట్రంప్**

లెబనాన్‌పై దాడుల పేరుతో ఇరాన్ చర్చలను నిలిపేసినా తాను పట్టించుకోబోనని ట్రంప్ స్పష్టం చేశారు. 'కచ్చితంగా చెప్పాలంటే వారు చర్చలను ముగించినా నేను లెక్కచేయను. చమురు ధరల విషయంలో నాకు ఆందోళన లేదు. అవి సమీప భవిష్యత్తులో కుప్పకూలిపోతాయి' అని ట్రంప్ పేర్కొన్నారు.

# బస్టాండ్ల అభివృద్ధికి మూడు కోట్ల నిధులు : మంత్రి శ్రీధర్ బాబు

**పెద్దపల్లి, మే 31 (ప్రజాతీర్పు)**

పెద్దపల్లి జిల్లా మంథని అభివృద్ధి సిగలో మరో మణిహారం చేరనున్న ది. రూ.3 కోట్లతో అధు నాతన హంగులతో మంథని, కాళేశ్వరం బస్టాండ్ల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ బస్టాం డ్ల అభివృద్ధితో ప్రజా రవాణా సేవలు మరింత మెరుగుపడ తాయని, పొన్నం ప్రభాకర్ తెలిపారు. దీనిలో భాగంగా.. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. మంథని బస్టాండ్లో రెండు అదనపు ఫ్లాట్ ఫారాల నిర్మాణం కోసం 74 లక్షలు ఇతర అభివృద్ధి పనులకు19 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆదివారం మధ్యా హ్నం తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, తో పాటు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షలతో కలిసి మంథని బస్టాండ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..2027 లో నిర్వహించే గోదావరి పుష్కరాల కోసం ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీని నియమించిందని




కుంభమేళను తలపించే స్థాయిలో గోదావరి పుష్కరాలు నిర్వహించేందుకు సమగ్ర కార్యాచరణ సిద్ధం చేస్తున్నానని చెప్పారు. కాగా..తెలంగాణ ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, ప్రత్యేక చొరవ తో సర్వంగ సుందరం గా మంథని నడి ఒడ్డున గల బస్టాండు భవన నిర్మాణ పనులను త్వరలో చేపట్టనున్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) జూన్ 1**

వేములవాడ అర్బన్ మండలం చింతల్టన గ్రామానికి చెందిన మండల మాజీ వైస్ ఎంపీపీ ఆర్ సి రావు పెద్దమ్మ రేగులపాటి భాగ్యలక్ష్మి గారు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు గారు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మాజీ జడ్పీటీసీ మ్యకల రవి సర్పంచ్ గొట్ల కుమార్ సీనియర్ నాయకులు రాజిరెడ్డి, ముత్త మహేష్, వెంకటరమణ, తిరుపతి, నాయిని రవి, సందీప్ రెడ్డి, మెరుగు శ్రీనివాస్, ఎర్రం రవి, కట్ట తిరుపతి, హరికృష్ణ తదితరులు ఉన్నారు.




## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి...

### అదనపు కలెక్టర్ బి. రాజాగౌడ్.

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 1.**

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 67 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పొగాకు నిషేధ దినోత్సవం -2026 సందర్భంగా జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పదవుల్లో పద్మశాలీయులకు అన్యాయం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 1**



ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మరియు మంచిర్యాల జిల్లాలో ని మండల అధ్యక్ష పదవులలో, పట్టణ మున్సిపాలిటీ అధ్యక్ష పదవులలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా పద్మశాలి సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఈరోజు తెలంగాణ చేనేత ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మరియు మంచిర్యాల జిల్లాలో 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో, గ్రామ పంచాయతీ , మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పద్మశాలి సామాజిక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు తీవ్ర స్థాయిలో కృషి చేసినారని అయినప్పటికీ ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన జిల్లా కమిటీ లలో కానీ , మండల అధ్యక్ష పదవుల్లో కానీ, పట్టణ కార్పొరేషన్ అధ్యక్ష పదవుల్లో కానీ పద్మశాలీయులకు సరి అయిన ప్రాతునిధ్యం కలిపించకపోవడం శోచనీయం అని సమావేశం పేర్కోనది . అదే విధంగా 1978 నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ని గ్రామ స్థాయి నుండి మండల , పట్టణ, జిల్లా , రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శిగా, తెలంగాణ ఉద్యమ కరుడిగా తాటిపాముల నాగయ్య , పసుపునూరి,రంగయ్య ,జంజీరాల రాజం , మీసాల నర్సయ్య లాంటి ఎందరో నాయకులు తమ చివర శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసినారనే విషయాన్ని రాష్ట్ర జిల్లా ల నాయకత్వం విశ్వరించడం చాన బాధాకరం అని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ పెద్దలు , జిల్లా , మండల , మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పించే విధంగా కృషి చేయాలని ఈ సమావేశం డిమాండ్ చేసింది. లేని యెడల రాబోయే జడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికలలో పద్మశాలీయుల సత్తా ఏమిటో కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా జై మార్కండేయ జైజై పద్మశాలి.. పద్మశాలీయులారా ఏకం కండి,రాజ్యాధికారంలో వాటా కోసం , సామాజిక న్యాయం కోసం అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. కె.బి,రామ్మోహన్ పద్మశాలి ఉపాధ్యక్షులు తెలంగాణ చేనేత ఐక్యవేదిక.

## 27 రాజ్యసభ స్థానాలకు 18న ఎన్నికలు

రాజ్యసభలోని 27 స్థానాలకు, మూడు రాష్ట్రాల్లో శాసన మండలి స్థానాలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ)విడుదల చేసింది. ఆయా స్థానాల్లో ఎన్నికల కోసం ఈనెల 18న పోలింగ్‌ను నిర్వహిస్తున్నట్టు సోమవారం ప్రకటించింది. అదే రోజు సాయంత్రం 5 గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ఉంటుందని ఈసీఐ తెలిపింది. ఎన్నికల షెడ్యూల్‌లో తెలిపిన వివరాల ప్రకారం, అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ జూన్ 1తో మొదలై.. జూన్ 8తో ముగుస్తుంది.

## భారతీయ మెడికల్, సేల్స్ రిప్రజెంటేటివ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా సురేష్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 1**




భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంఘమైన భారతీయ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్ యూనియన్ (బిఎంఎస్ఆర్యు ) రాష్ట్ర అధ్యక్షుడిగా,బిఎంఎస్ నాయకులు పప్పుల సురేష్ నియమితులయ్యారు.కార్మిక ఉద్యమంలో ఆయనకున్న అనుభవం, అంకితభావం, గుర్తిస్తూ సంఘం రాష్ట్ర సంఘటన కార్యదర్శి రామ్మోహన్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూర్పు రాంరెడ్డి ఈ కీలక బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా పప్పుల సురేష్ మెడికల్ రిప్రజెంటేటివ్‌లు,సేల్స్ రిప్రజెంటేటివ్‌లు , ఫార్మా రంగ ఉద్యోగులు నేడు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని అన్నారు. పెరుగుతున్న పనిభారం,ఉద్యోగ భద్రత లేకపోవడం, లక్ష్యాల పేరుతో మానసిక ఒత్తిళ్లు,కార్మిక చట్టాల అమలులో లోపాలు వంటి అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర ఉద్యమాన్ని నిర్మించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. అలాగే "ఉద్యోగుల హక్కుల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యం అన్నారు. రాష్ట్రంలో ప్రతి మెడికల్ సేల్స్ ఉద్యోగికి (బిఎంఎస్ఆర్ యు )అండగా నిలుస్తుందని , సంఘటిత శక్తితో ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి, వారి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన హక్కులను సాధించేందుకు నిరంతరంపోరాడుతామన్నారు. .పప్పుల సురేష్ నియామకంపై రాష్ట్రవ్యాప్తంగా బిఎంఎస్ నాయకులు,కార్మిక సంఘ ప్రతినిధులు, మెడికల్ సేల్స్ రంగ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.ఆయన నాయకత్వంలో బిఎంఎస్ఆర్ యు మరింత బలోపేతమై ఉద్యోగుల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిదంగా ప్రధాన కార్యదర్శి గా సిహెచ్ రాఘవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు గా వి డిజగదీష్ జాయింట్ సెక్రటరీ గా మహేష్ కోశాధికారి గా క్యాతం శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ నియామకానికి సహకరించిన బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కలాల్ శ్రీనివాస్ రాష్ట్ర నాయకులకు వారంతా ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

## బీర్పూర్ మండలంలోని 4 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతుల ప్రారంభం.

**బీర్పూర్, జూన్1 (ప్రజా తీర్పు)**

బీర్పూర్ మండలంలో ఎంపీపీఎస్ తుంగూర్,ఎంపీపీస్ కొల్వాయి ,ఎంపీ యుపిఎస్ కండ్లపల్లి, ఎంపీయుపిఎస్ మంగెల.నాలుగుపాఠశాలలో2026-27విద్యాసంవత్సరంలో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభిస్తున్నట్లు మండల విద్యాధికారి శ్రీ సిరుప నాగభూషణం.తెలియజేశారు కావున ఆయా గ్రామాల్లోని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు..

# నైతికత లేని గెలుపు... పునాది లేని భవనమేనా?



**డా .సూర్యదేవర రామకృష్ణ ,**
**9490754169**

జయం సాధించడం ఒక అద్భుతమైన కళ. అది కేవలం అదృష్టం వల్ల వచ్చేది కాదు, అది ఒక నిరంతర శ్రమ, ఒక సుదీర్ఘ తపస్సు. కానీ సమాజంలో ఆ జయం చిరస్థాయిగా నిలబడాలంటే, అది కచ్చితంగా విలువల పునాది మీద మాత్రమే నిర్మించబడాలి. నేటి ఆధునిక సమాజంలో విజయవంతులు మనకు కోకొల్లలుగా కనిపిస్తారు. ప్రముఖ పత్రికల ముఖచిత్రాలు, సోషల్ మీడియా వేదికల్లో లక్షల మంది అనుచరులు, మెడలో మెరిసే పురస్కారాల దండలు, బహుళజాతి సంస్థల బ్రాండ్ ఎంబాసిడర్ పాత్రలు ఇవే నేటి విజయానికి కొలమానాలుగా మారాయి. కానీ, ఆ చమత్కార విజయాల వెనకాల ఎంతమంది నిజంగా ఉన్నతమైన విలువలతో జీవిస్తున్నారు? ఎంతమంది ప్రతికూల పరిస్థితుల్లోనూ సత్యాన్ని ఆశ్రయిస్తున్నారు? ఈ తరం యువత అత్యంత ప్రాధాన్యతతో అడగవలసిన, సమాధానం వెతకవలసిన ప్రశ్న ఇది.తెలుగు సంస్కృతీ సంప్రదాయాలలో విజయం అన్న పదానికి కేవలం భౌతిక ఫలితాలు లేదా ఆర్థిక లాభాలు మాత్రమే పరిమితులు కావు. అది అంతకంటే మిన్నగా ఒక పవిత్రమైన నైతిక ప్రయాణం. మన పూర్వీకులు జయించడం అంటే బాహ్య ప్రపంచాన్ని లొంగదీసుకోవడం కాదు, ముందుగా తమ అంతరంగంలోని మనసును జయించడం అని స్పష్టమైన అర్థం చెప్పారు. ఇంద్రియాలను, అహంకారాన్ని, లోభాన్ని, అసత్యాన్ని పూర్తిగా జయించినవాడే నిజమైన విజేత అని మన పూర్వ ఆచార్యులు ఉద్ఘాటించారు. అయితే, దురదృష్టవశాత్తూ ఈ మహోన్నతమైన తత్వం నేటి ఆధునిక కాలంలో మరుగునపడిపోయింది.విలువలు లేని విజయం పునాది లేని భవనం వంటిది. అది బాహ్య ప్రపంచానికి ఎంత ఉన్నతంగా, ఆకర్షణీయంగా కనిపించినా, కాలం విసిరే ఒక్క చిన్న తుఫానుకే కూలిపోతుంది.ఈ తరంలో విజయం అనే పదానికి అర్థం కేవలం సంపాదించిన డబ్బు, అనుభవిస్తున్న పదవి, సమాజంలో వచ్చే తాత్కాలిక పేరు మాత్రమే అయిపోయింది. మన ఇళ్లలో పిల్లలకు చిన్నప్పటి నుండే నువ్వు క్లాసులో మొదటి స్థానం తీసుకోవాలి అని పదే పదే ఒత్తిడి తెస్తాం. కానీ ఏ పరిస్థితిలోనైనా నీతిగా జీవించు అని ఎంత తరచూ, ఎంత గట్టిగా చెప్తున్నాం? పరీక్షలలో నకలు (కాపీ) చేసి, మోసం ద్వారా మొదటి స్థానం పొందినా సరే అది నిజంగా విజయమా? ఒక వ్యాపారి అవినీతి మార్గాల్లో వేలకోట్లు సంపాదించి, ఆ ధన బలంతో సంఘంలో నకిలీ గౌరవం పొందుతున్నాడు అది విజయమా? ఒక ప్రజాప్రతినిధి అబద్ధాలతో, తప్పుడు వాగ్దానాలతో అధికారాన్ని చేజిక్కించుకుంటే అది విజయమా? ఈ ప్రశ్నలు మనల్ని లోలోపల అసౌకర్యానికి గురిచేస్తే అది అసహజం ఏమాత్రం కాదు, అది మన నిద్రిస్తున్న మనసాక్షి మళ్లీ మేల్కొంటున్నదనడానికి స్పష్టమైన సంకేతం.విలువలు అంటే కేవలం సమాజం ముందు మంచిగా నడుచుకోవడం అని మాత్రమే కాదు. అవి మన జీవితంలోని ప్రతి ముఖ్యమైన నిర్ణయంలో, మనం వేసే ప్రతి అడుగులో కనిపించే బలమైన అంతర్గత స్తంభాల ఎవరూ మనల్ని గమనించనప్పుడు, ఒంటరిగా ఉన్నప్పుడు కూడా సత్యాన్ని, ధర్మాన్ని పాటించడం. మన వల్ల ఏదైనా తప్పు జరిగినప్పుడు సాకులు చెప్పకుండా, దానిని ధైర్యంగా అంగీకరించి సరిదిద్దుకోవడం. మన ఎదుగుదలలో మనకు చిన్న సహాయం చేసిన వారిని కూడా జీవితాంతం గుర్తు పెట్టుకోవడం. అపారమైన విజయం సాధించిన తర్వాత కూడా అహంకారం తలకెక్కించుకోకుండా నేల మీదనే నిలబడడం. కేవలం తన స్వంత అభ్యున్నతి కంటే సమాజ శ్రేయస్సును ముందుగా ఆలోచించడం.ఇవే నిజమైన విలువలు. ఇవి కేవలం నీతి పుస్తకాల్లో చదువుకునే పొడి పదాలు కావు మన నిత్య జీవితంలో ప్రతిక్షణం ఆచరించి జీవించాల్సిన ఉన్నత సంస్కారాలు.మరో ముఖ్యమైన గమనించవలసిన విషయం ఏమిటంటే నిజమైన విలువలు ఉన్నవారు తమ విజయాన్ని ఎప్పుడూ ఒంటరిగా అనుభవించరు. వారు తమతో పాటు తమ చుట్టూ ఉన్న సమాజాన్ని, తోటి మనుషులను కూడా సమానంగా ఎదగనిస్తారు. ఒక నిజమైన నాయకుడు ఎల్లప్పుడూ తన బృందానికి పూర్తి గుర్తింపు ఇస్తాడు. ఒక నిజమైన వ్యాపారవేత్త తన సంస్థలోని సాధారణ ఉద్యోగులను సైతం తన కుటుంబ సభ్యుల్లా గౌరవిస్తాడు. ఒక నిజమైన తల్లిదండ్రులు తమ పిల్లల మార్కుల కంటే వారి నైతిక విద్యా వికాసానికి అగ్రప్రాధాన్యత ఇస్తారు. ఇది కేవలం పుస్తకాల్లో ఉండే ఆదర్శవాదం కాదు సమాజ మార్పుకు అవసరమైన ఆచరణాత్మక విధానం.మన సమాజంలో నేడు విలువలు ఎందుకు అంతకంతకూ తక్కువగా కనిపిస్తున్నాయి? దీనికి ప్రధానంగా మూడు కారణాలను విశ్లేషించవచ్చు. నేటి వేగవంతమైన సమాజంలో కష్టపడి, ఓపికతో సాధించు అన్న నిలకడైన తత్వం కంటే ఏదో ఒక రకంగా వేగంగా పొందు అన్న క్షణిక మనస్తత్వం విపరీతంగా అధికమైంది. ఇంటర్నెట్ లో ఎవరి జీవితం రంగురంగులుగా, అందంగా కనిపిస్తోందో అదే పరమ సత్యమని భ్రమపడటం నేటి తరం బలహీనత. వాస్తవంలో, ఒక నిమిషం పాటు ఆనందంగా కనిపించే ఆ రీల్ లేదా ఫోటో వెనక సదరు వ్యక్తి ఎన్ని నైతిక రాజీలు పడ్డాడో ఎవరికీ తెలియదు. సమాజంలో పోటీ ఉండటం మంచిదే, కానీ అది పక్కవారిని తొక్కేయాలనే స్వార్థంతో నైతికతను కోల్పోయినప్పుడు విషపూరితంగా మారుతుంది.విలువలు ఉన్న వ్యక్తి సమాజంలో ఎల్లప్పుడూ తక్షణ ప్రశంసలు పొందకపోవచ్చు. అతడు అందరిలాగా చమత్కారంగా మాట్లాడుతూ అందరికీ ఇష్టుడు కాకపోవచ్చు. కానీ లోలోపల అతడిని చూసి ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా గౌరవిస్తారు. క్లిష్ట సమయాల్లో అతడి మాటలను మాత్రమే నమ్ముతారు. ఆపదల్లో సైతం అతడి వెంటే నడుస్తారు. ఇది ప్రజాదరణతో వచ్చే తాత్కాలిక విజయం కాదు; ఇది ఒక ఉదాత్తమైన జీవితాన్ని జీవించడం ద్వారా సాధించే శాశ్వత విజయం.మన భారతీయ చరిత్రలో విలువలకు, విజయానికి లంకె కుదిర్చిన మహోన్నత వ్యక్తులు ఎందరో ఉన్నారు. మహాత్మా గాంధీ తన ప్రాణాన్ని సైతం పణంగా పెట్టి సత్యగ్రహాన్ని, అహింసను నిలబెట్టారు. గౌతమ బుద్ధుడు భోగభాగ్యాలతో కూడిన రాజ్యాన్ని వదిలి మానవాళి శ్రేయస్సు కోసం జ్ఞానాన్ని ఎంచుకున్నారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జునుడికి ఫలాన్ని ఆశించకుండా కేవలం నీ కర్తవ్యాన్ని సక్రమంగా చేయి అని బోధించారు. ఈ సందేశాలు వేల సంవత్సరాల కాల గమనాన్ని తట్టుకుని నేటికీ మనకు మార్గదర్శనం చేస్తున్నాయంటే అందులోనే వాటి శాశ్వత నైతిక శక్తి దాగి ఉంది.నేటి యువతకు నా విన్నపం ఒక్కటే మీరు జీవితంలో అద్భుతమైన విజయాన్ని సాధించండి. ఉన్నత శిఖరాలను అధిరోహించండి. కానీ ఆ ప్రయాణ మార్గంలో మీ నైతికతను, మీ ఇచ్చిన మాటను, మీలోని మనిషితనాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ కోల్పోకండి. ఒక చిన్న అసత్యం లేదా అడ్డదారి మీకు తాత్కాలికంగా పెద్ద లాభాన్ని ఇచ్చినా అది మీ అంతరాత్మను శాశ్వతంగా గాయపరుస్తుంది. అదే ఒక నిజాయితీగలిగిన నిర్ణయం మీకు ప్రస్తుతానికి కొంత నష్టాన్ని కలిగించినా అది మీ ఆత్మగౌరవాన్ని సమాజంలో పదింతలు పెంచుతుంది. అలాగే తల్లిదండ్రులకు నాదొక చిన్న మనవి మీ పిల్లలకు కేవలం ర్యాంకులు, మొదటి స్థానం తేవడమే జీవిత పరమార్థంగా మార్చకండి. వారు సమాజంలో నైతికంగా మొదటి వరుసలో నిలబడాలని కోరుకోండి. ఒకవేళ మీ కొడుకు పరీక్షలో ఫెయిలైనా సరే అది అతడు కాపీ కొట్టకుండా నిజాయితీగా రాసి ఫెయిలైతే, ఆ నిజాయితీని చూసి గర్వించండి. ఎందుకంటే పిల్లలకు చిన్నతనంలోనే విలువలు నేర్పించడమే జీవితంలో తల్లిదండ్రులు ఇచ్చే అతిపెద్ద నిజమైన విద్య.సమాజానికి కూడా ఒక మొరఎవరైనా మన కళ్లముందు విలువలతో, నిరాడంబరంగా జీవిస్తుంటే వారిని గుర్తించండి. వారి ఆదర్శవంతమైన కథలను పదిమందికీ చెప్పండి. వారిని నేటి పిల్లలకు రోల్ మోడల్స్ గా పెట్టండి. అవినీతిపరులు ఎంతటి అధికారంలో ఉన్నా వారిని ధైర్యంగా ప్రశ్నించండి. మీ ఓటు, మీ సామాజిక గొంతు, మీ నైతిక మద్దతుఇవన్నీ ఎల్లప్పుడూ విలువలకు మాత్రమే అండగా నిలవాలి.చివరగా ఒక్క మాటభౌతిక విజయం తాత్కాలికం, కానీ నైతిక విలువలు శాశ్వతం. ఒక వ్యక్తి ఈ భూమిపై మరణించిన తర్వాత అతడు సంపాదించిన ఆస్తులు, అనుభవించిన పదవులు, పొందిన పురస్కారాలు ఏవీ అతడితో రావు, ఇక్కడ మిగలవు. సమాజంలో మిగిలేది ఒక్కటేఅతడు బ్రతికినంత కాలం ఎలాంటి వ్యక్తిగా జీవించాడు అని జనం చెప్పుకునే మాటలు మాత్రమే. ఆ మనిషి నమ్మిన మాటకు ప్రాణమిచ్చాడు అని చెప్పుకుంటారా? లేదా ఆ మనిషి నిస్వార్థంగా ఇతరులకు సహాయం చేశాడు అని గుర్తుంచుకుంటారా? లేక ఆ మనిషికి ఎంత కష్టమొచ్చినా తన నిజాయితీని వదలలేదు అని కొనియాడతారా? ఇదే ఒక మనిషి సాధించే నిజమైన అసలైన విజయం. ఇదే తరాలు దాటినా చెరిగిపోని శాశ్వత కీర్తి. సమాజంలో తాత్కాలిక విజయం ఉన్నవారు చాలామంది ఉంటారు అది నిజమే కావచ్చు. కానీ విలువలు కలిగి ఉన్నవారే చరిత్ర గమనాన్ని మార్చగలరు. వారే తరతరాలకు మార్గదర్శక ఆదర్శమూర్తులు అవుతారు. వారే ఈ భూమిపై నిజంగా సార్థకమైన జీవితాన్ని జీవించిన వారు. మరి ఈ నైతిక యుద్ధంలో మీరు ఏ వైపు నిలబడతారో మీరే ఆత్మపరిశీలన చేసుకుని నిర్ణయించుకోండి ఈరోజే, ఇప్పుడే.

# కామ్రేడ్ జడ మల్లయ్య 14వ వర్ధంతి

**(పగడాల రామారావు. ప్రజాతీర్పు గార్ల మండల ప్రతినిధి) జూన్ 1**



● గార్ల స్థానిక మండల పరిధిగోపాలపురం గ్రామానికి చెందిన సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ మండల నాయకులుకామ్రేడ్ జడమల్లయ్య 14వ వర్ధంతి సభ గ్రామంలో సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు సిహెచ్ గణేష్ అధ్యక్షతన మే 31 రాత్రి నిర్వహించారు.

● ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శిగౌని ఐలయ్య ప్రసంగిస్తూ కామ్రేడ్ మల్లయ్య పీడిత తాడిత ప్రజల కోసం దేశంలో అసమానతలు ఉన్నాయని సమ సమాజం కావాలని పోరాటం చేశాడని అన్నాడు మార్క్సిజం లేని నిజం మావో ఆలోచన విధానం వెలుగులో గ్రామాలను అధ్యయనం చేసి గ్రామాలలో ఉన్న దోపిడీ, రాపిడీలకు వ్యతిరేకంగా ప్రజలకు న్యాయం జరగాలని ముఖ్యంగా కూలీలకు కూలి పెంచాలని రైతులకు గిట్టుబాటు ధర కావాలని ఉండటానికి గూడు కావాలని అనేక ప్రజా సమస్యలు తీసుకొని పరిష్కారం చేయడంలో కామ్రేడ్ మల్లయ్య గ్రామంలో అగ్రభాగాన ఉన్నాడని అన్నాడు కామ్రేడ్ మల్లయ్య ప్రజలలో తలలో నాలికలాగా ఉండడం వలన వారి యొక్క ఆదరాభిమానాలను చూ రగొని శత్రువు కళ్ళల్లో నలుసుగా మారాడని అన్నాడు కామ్రేడ్ మల్లయ్య నక్సలబరి శ్రీకాకుళం గోదావరి రైతాంగ పోరాటాలు వెలుగులు పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపుని అమలు చేయడంలో ముందు పీఠాన ఉన్నాడని అన్నాడు కామ్రేడ్ మల్లయ్య భౌతికంగా ప్రజల మధ్య లేకున్నా వారి కోసం చేసిన పోరాటపందా దాని విలువలు త్యాగము చిరస్థాయిగా ఉన్నాయని అన్నారు కామ్రేడ్ మల్లయ్య ఏ విలువల కోసం అయితే పోరాడాడో ఈ 14 సంవత్సరాల కాలంలో నిరుద్యోగం అధిక ధరలు అవినీతి బంధుప్రీతి లంచగొండితనం నర్తన చేస్తున్నాయని అన్నారు.

● ఈ సభ కంటే ముందు గ్రామంలో భారీ ప్రదర్శన చేసి కామ్రేడ్ జడ మల్లయ్య స్తూపం పై పార్టీ సీనియర్ నాయకులు జంగాల పెంటయ్య ఎర్రజెండా ను ఆవిష్కరించారు అనంతరం జరిగిన సభలో

● సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు జడ సత్యనారాయణ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు జే సీతారామయ్య సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కామ్రేడ్ సక్రు డివిజన్ నాయకులు మట్టపల్లి వీరభద్రం ఇర్రిరవి జడ ఐలమ్మ పి వై ఎల్ మండల నాయకులు మట్టపల్లి వేణు గుడి చుట్టూ జస్వంత్ పార్టీ సీనియర్ నాయకులు చింతల గురవయ్య జంగాల లింగయ్య గోళ్ళ మాధవరావు గొల్ల వెంకన్న గోస్ బజార్ య్యా రామ్ దా స్ భద్రాజీ రామకృష్ణ ఆంగ్గోత్ మంగీలాల్ ఇమ్మడి భద్రయ్య నాగరాజు జంగాల సత్యవతి సుశీల శోభ సుగుణ మధు జనార్ధన్ రవి వడ్డేపూడి మల్లయ్య కొండలరావు శ్రీశైలం వార్డు సభ్యులు దేవదాస్ తదితరులు పాల్గొన్నారు. ఇట్లు- జీ సక్రు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి.



## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 1**

ఈ రోజు భైంసా పట్టణంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి -- ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు. ఈసందర్భంగామహిళలకు చీరలను పంపిణీ చేసి,మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల ఆర్థిక,సామాజిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మహిళా సాధికారతకు దోహదపడే సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం నిరంతరం కొనసాగిస్తోందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,మహిళా సంఘాల సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలన...



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 1.**

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పలు ఫిర్యాదులను పరిశీలించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా, పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని, విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి, క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు.



## కాలనీ వాసుల ఆవేదన యూజీడీ, సీసీ రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలి

**చింతల్, జూన్ 1 (ప్రజా తీర్పు)**

మేము, భవాని నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు, తారా ఫంక్షన్ హాల్ సమీపంలోని భవాని నగర్ కాలనీలో నెలల తరబడి నిలిచిపోయిన యూజీడీ (ఖ+ఐ) మరియు సీసీ రోడ్ల పనుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేస్తున్నాము. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు మధ్యలో నిలిచిపోవడంతో కాలనీలో మురుగునీరు రోడ్లపైకి వస్తోంది. రోడ్లు దెబ్బతిని ప్రజల రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారి, నీటి నిల్వలు, దోమల వ్యాప్తి, దుర్వాసన మరియు ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. కాలనీవాసులు క్రమం తప్పకుండా ఇంటి పన్నులు, ఇతర మున్సిపల్ పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, ప్రాథమిక మౌలిక సదుపాయాలు అందకపోవడం విచారకరం. వృద్ధులు, మహిళలు, విద్యార్థులు మరియు ఉద్యోగులు ప్రతిరోజూ అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదు. పనులు ఎందుకు నిలిచిపోయాయో ప్రజలకు వివరించాలి. ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులను ఎటువంటి రాజకీయ లేదా పరిపాలనా కారణాలతో ఆలస్యం చేయకుండా వెంటనే పునఃప్రారంభించి పూర్తి చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము.

ప్రజల సంక్షేమం కంటే రాజకీయాలు ముఖ్యమనే పరిస్థితి ఉండకూడదు. ప్రజలు చెల్లించే పన్నులతోనే ప్రభుత్వ వ్యవస్థ నడుస్తుంది. అందువల్ల ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడం ప్రభుత్వ మరియు సంబంధిత అధికారుల బాధ్యత. అధికారులు తక్షణమే స్పందించి నిలిచిపోయిన యూజీడీ పనులను వెంటనే ప్రారంభించాలి. సీసీ రోడ్ల నిర్మాణాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలి. పనుల ఆలస్యానికి గల కారణాలను ప్రజలకు వెల్లడించాలి. పూర్తి చేసే గడువును అధికారికంగా ప్రకటించాలి. లేనిపక్షంలో భవాని నగర్ కాలనీ ప్రజలు ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుంది. ఈ కార్యక్రమంలో నల్ల జై శంకర్ గౌడ్ మేడ్చల్ అర్బన్ జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి ,పులి బలరాం జిల్లా కౌన్సిల్ సభ్యుడు మరియు రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి నీటి సౌకర్యం కల్పించాలని వార్డ్ కౌన్సలర్ కోర్లపాటి శివ కిరణ్ వినతి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 01**



మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు మసీద్ లైన్, రామాలయం వెనుక లైన్ కు మంచినీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మంచినీటిని సరఫరా చేయాలని సింగరేణి 24 ఏరియా సివిల్ సూపర్వైజర్ మహేష్ కు సోమవారం 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ వినతి పత్రం అందజేశారు. 22వ వార్డు మస్జిదు లైన్, రామాలయం వెనుక లైన్ కు మంచినీరు రాక సుమారుగా ఐదు రోజులు కావస్తుందని తెలిపారు. వేసవికాలం కావడంతో మంచినీరు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి అధికారులు స్పందించి మంచినీటిని సరఫరా చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని కోరారు.



## గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తాం..

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) జూన్ 1.**

వచ్చే గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహిస్తామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవ్ పూర్ మండలం కాళేశ్వరంలో నిర్వహిస్తున్న పవిత్ర సరస్వతి నది అంత్య పుష్కరాల సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ నది స్నానం ఆచరించి, అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి శ్రీ శ్రీధర్ బాబు గారి నేతృత్వంలో ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా సరస్వతీ పుష్కరాలకు ఏర్పాట్లు చేసినట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. ఇదే స్ఫూర్తితో వచ్చే గోదావరి పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. కాళేశ్వరం క్షేత్రం ఆధ్యాత్మికంగా ఎంతో విశిష్టమైనదని, సరస్వతి అంత్య పుష్కరాలు భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని కలిగించే మహోత్సవమని పేర్కొన్నారు. శ్రీ ముక్తేశ్వర స్వామి వారి ఆశీస్సులు, సరస్వతి అమ్మవారి కరుణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. కష్టకాలంలో ఉన్నవారికి తాను ఇచ్చిన హామీలు వేరే విధంగా ఆశీర్వదించాలని భగవంతుని వేడుకున్నారు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఉత్తరాఖండ్ సమావేశానికి కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) జూన్ 1**



ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 117 వ సమావేశాల్లో గౌరవ అతిథిగా పాల్గొనాల్సిందిగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ కు ఋషికేష్ నగరపాలక సంస్థ ఆహ్వానం పలికింది. ఈ మేరకు సోమవారం ఋషికేష్ నగరపాలక సంస్థ నుండి మేయర్ కోలగాని శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రికను పంపించారు. జూన్ 3, 4 తేదీల్లో ఋషికేశ్ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ అధ్యక్షురాలు రేణు బాల గుప్తా అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఉత్తరాఖండ్ ముఖ్య మంత్రి పుష్కర్ సింగ్ ధామి తో పాటు పలువురు క్యాబినెట్ మంత్రులు, రాజ్యసభ, లోక్ సభ సభ్యులు హాజరుకానున్నారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ కార్యదర్శి ఆహ్వాన కర్త మనోజ్ గుప్తా, సహా ఆహ్వాన కర్త, ఋషి కేష్ నగరపాలక సంస్థ మేయర్ రణజాయ్ పాన్వర్ ల ఆహ్వానం మేరకు మేయర్ కోలగాని శ్రీనివాస్ సమావేశాల్లో పాల్గొననున్నారు. ప్రధానంగాఈ సమావేశాల్లో దేశంలోని వివిధ రాష్ట్రాల మేయర్లు పాల్గొని పట్టణాభివృద్ధి, నగర పాలన, ప్రజా సేవల మెరుగుదల, స్మార్ట్ సిటీ కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించనున్నారు.

## ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 1**



ముఖ్యమంత్రి ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకం కింద విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు అర్హులైన మైనారిటీ విద్యార్థులు జూన్ 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు తెలిపారు. జూలై 31లోపు ఆన్‌లైన్ దరఖాస్తులతో పాటు సంబంధిత ధ్రువపత్రాల ఒరిజినల్స్, మూడు సెట్ల జిరాక్స్ ప్రతులను జిల్లా మైనారిటీస్ సంక్షేమ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీలు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. డిగ్రీ లేదా ఇంజినీరింగ్‌లో 60 శాతం మార్కులతో పీజీ కోర్సులకు, పీజీలో 60 శాతం మార్కులతో డాక్టరేట్ కోర్సులకు విదేశీ విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 2026 జనవరి 1 నుంచి జూన్ 30 మధ్య అడ్మిషన్ పొందిన వారు అర్హులని తెలిపారు. కుటుంబ వార్షిక ఆదాయం రూ.5 లక్షలలోపు ఉండాలని, అమెరికా, యూకే, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా దేశాల్లోని విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎంపికైన విద్యార్థులకు రూ.20 లక్షల వరకు ఆర్థిక సహాయం రెండు విడతలుగా అందజేయడంతో పాటు రూ.60 వేల వరకు విమాన ప్రయాణ ఖర్చులను కూడా ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. పూర్తి వివరాలకు తెలంగాణ ఈ-పాస్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

## పేదల సొంతింటి కలను నెరవేర్చుతున్నాం

● ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**గోదావరిఖని , జూన్ 1 ,(ప్రజా తీర్పు):**



ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. సోమవారం నియోజకవర్గంలోని బసంత్‌నగర్, పాలకుర్తి, కొత్తపల్లి, రామారావుపల్లి, గోలివాడ గ్రామాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. నూతన గృహాల్లోకి ప్రవేశించిన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు శాశ్వత నివాస సౌకర్యం కల్పించడంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా అనేక కుటుంబాలు సొంత గృహాన్ని పొందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు వరం

ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన సీనియర్ జర్నలిస్ట్

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 1**



కుబీర్ మండలంలోని పార్డి(బి) గ్రామంలోని సీనియర్ జర్నలిస్ట్ షేక్ గఫూరోద్దీన్ నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై,రిబ్బన్ కట్ చేసి ఇంటినిప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడి ప్రవీణ్,మాజీ సర్పంచ్ కె. రాజన్న,గ్రామ పంచాయతీ కార్యదర్శి భూమేష్,ఆత్మ డైరెక్టర్ పి. నరేందర్,మరియు జ్యోతిర్మాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన గఫూరోద్దీన్ కుటుంబ సభ్యులకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ?ప్రభుత్వానికి వారు ధన్యవాదాలు తెలిపారు. అధికారులకుసన్మానం. ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ షేక్ గఫూరోద్దీన్ మాట్లాడుతూ.. పేద ప్రజల సొంతింటి కలని నిజం చేస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ఎందరో పేద కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోందని కొనియాడారు. అనంతరం, తమ గృహప్రవేశ వేడుకకు విచ్చేసిన అధికారులు, ప్రజాప్రతినిధులను ఆయన శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ వేడుకలో వార్డు సభ్యులు సాయినాథ్‌తో పాటు గ్రామ ప్రముఖులు, పాత్రికేయ మిత్రులు మరియు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలోపాల్గొనడంజరిగింది.



## ఈనెల 5వ తేదీ లోపు మండలంలోని అన్ని కేంద్రాల్లో వరి ధాన్య కొనుగోళ్లు పూర్తి చేస్తాం

### పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 01**

ఈరోజు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు పెగడపల్లి మండలం నామాపూర్ లో నందగిరి పి ఎ సి ఎస్ ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాన్ని మండల నాయకులతో కలిసి సందర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ అనంతరం చైర్మన్ మాట్లాడుతూ 95% కొనుగోళ్లు పూర్తి చేశామని రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వంలో మిల్లర్లకు వరి ధాన్యం తరలించిన వెంటనే ఆన్లైన్ చేయడంతో 24 గంటల్లోపు రైతు ఖాతాలో నేరుగా డబ్బు జమ కావడం జరుగుతుందని అదేవిధంగా రాబోవు ఐదు రోజులలో మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న మిగతా వరి ధాన్యం పూర్తిగా తూకం వేసి మిల్లర్లకు తరలిస్తామని ఒకవేళ వర్షం కురిసి దాన్యం తడిసినా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కడారి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్ చెట్ల కిషన్ నాయకులు సందీ మల్లారెడ్డి ఆకుల విష్ణు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి కొనుగోలు నిర్వాహకులు శ్రీనివాస్ పలువురు నాయకులు పాల్గొన్నారు.



## ఆయిల్ పామ్ సాగుకు నాణ్యమైన మొక్కలు సిద్ధం చేయాలి

- ప్రభుత్వ భూముల వివరాలు సమగ్రంగా రూపొందించాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 1**

జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అవసరమైన నాణ్యమైన మొక్కలను సిద్ధం చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ భూముల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయడంతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. సోమవారం సుల్తానాబాద్ మండలంలోని రెబ్బల్ దేవ్‌పల్లి ఆయిల్ పామ్ ప్రైమరీ, సెకండరీ నర్సరీలను పరిశీలించిన కలెక్టర్, ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన మేరకు నాణ్యమైన మొక్కలను సిద్ధం చేసి రైతులకు సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. 48 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన నర్సరీలో ప్రస్తుతం ఉన్న మొక్కల పరిస్థితిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గత ఏడాది 40 వేల ఆయిల్ పామ్ మొక్కలను ఇతర జిల్లాలకు సరఫరా చేసినట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ప్రస్తుతం 20 వేల మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలియజేయగా, రానున్న సీజన్‌లో కనీసం వెయ్యి ఎకరాల సాగుకు అవసరమైన మొక్కలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్‌పల్లి పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలించిన కలెక్టర్, మండలంలోని అన్ని ప్రభుత్వ భూములకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి నివేదిక రూపంలో సమర్పించాలని తహసీల్దార్‌కు సూచించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన సందర్భంగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో పనులు చేపట్టాలని, ఎలాంటి రాజీ లేకుండా గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేలా నిర్మాణ పనులు సాగాలని సూచించారు. ఈ పర్యటనలో హార్టికల్చర్ అధికారులు మహేష్, జ్యోతి, తిరుమల ఆయిల్ ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కేశ్ కళ్యాణ్‌కర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.

**(వినోద్, ప్రజా తీర్పు,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా) జూన్ 01**

సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ మాలతి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి అదనపు కలెక్టరు (122) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదల, క్రమశిక్షణతోనే విజయాలు సాధ్యం

- ఐఏఎస్ నరహరి
- విద్యార్థుల కోసం ప్రత్యేక కెరీర్ హెల్ప్‌లైన్ ప్రారంభం

**(దుర్గం నగేష్ ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 1**



పట్టుదల, క్రమశిక్షణ, లక్ష్యసాధన పట్ల అంకితభావంతో కృషి చేస్తే జీవితంలో ఏ రంగంలోనైనా అత్యున్నత విజయాలు సాధించవచ్చని ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి అన్నారు. ఇటీవల పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలు, ఉన్నత విద్యా అవకాశాలు, పోటీ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లపై విస్తృతంగా చర్చించారు. ప్రతి విద్యార్థితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి ఆసక్తులు, అభిరుచులు, కెరీర్ లక్ష్యాలను తెలుసుకుని, వాటికి అనుగుణంగా ఎంచుకోవాల్సిన కోర్సులు, ఉన్నత విద్యా అవకాశాలపై మార్గనిర్దేశం చేశారు. తల్లిదండ్రులు పిల్లలపై అనవసరమైన మార్కుల ఒత్తిడి తీసుకురాకుండా, వారి సహజ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, వారి ఆసక్తులకు అనుగుణంగా కెరీర్ ఎంపికలకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్య, ఉద్యోగాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన మార్గదర్శకత్వం అందించేందుకు ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ 7095915728ను ప్రారంభించారు. ఈ సేవ ద్వారా విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకుని, నిపుణుల సలహాలు పొందవచ్చని తెలిపారు. సమావేశం అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఎదుర్కొంటున్న అవకాశాల కొరత, కెరీర్ అవగాహన లోపం, ఆర్థిక ఇబ్బందుల పరిష్కారానికి కృషి చేస్తామని నరహరి హామీ ఇచ్చారు. యువతకు సరైన సమయంలో సరైన మార్గదర్శకత్వం అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, విద్యార్థుల విజయమే భావి సమాజ అభివృద్ధికి బలమైన పునాది అవుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ సమావేశం తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని, భవిష్యత్ లక్ష్యాలపై స్పష్టత కల్పించిందని అభిప్రాయపడ్డారు.




## ప్రపంచ ప్రజల వ్యతిరేకి డోనాల్డ్ ట్రంప్ అయితే దేశ ప్రజల వ్యతిరేకి నరేంద్ర మోదీ

### పోటు రంగారావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్య దర్శి

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు ఇల్లందు) జూన్ 01**

ఇల్లందు :ప్రపంచ దేశాలపై దురాక్రమణ యుద్ధాలకు పాల్పడుతున్న నరహంతక అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశ ప్రజల వ్యతిరేకి అయితే పాసిస్ట్ విధానాలను అమలు చేస్తూ అవినీతి, హంతక పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ భారత ప్రజల వ్యతిరేకంగా ఉన్నారని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా (మాస్ లైన్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. సోమవారం ఇల్లందు పట్టణం చంద్రా కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్ కర్తవ్యాలు, ఉద్యమ,నిర్మాణ సమీక్ష సమావేశం ఇల్లందు మండల నాయకులు శ్రీరామ్ కోటయ్య అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభానికి ముందు జెండా ఆవిష్కరణ పూనెం కుమార్ చేశారు. అమరవీరుల సంతాప తీర్మానాన్ని ఇల్లందు మండల నాయకులు బండారి సత్యం ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య వక్తులుగా హాజరైన పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఎంఎల్ ప్రజాపంథా కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు హాజరై మాట్లాడుతూ ప్రపంచంలో అమెరికా తన ఆధిపత్యాన్ని చాటుకోవడం కోసం ఆయిల్ సంపదలు అధికంగా కలిగి ఉన్న ఇరాన్, ఇరాక్,లెబనాన్ దేశాలపై యుద్ధం ప్రకటించి అమాయక ప్రజలను చంపివేయడమే కాకుండా ఇరాన్ అధ్యక్షున్ని నిర్ధాక్షణంగా చంపి వేసిందని అన్నారు. ఇరాన్ ధైర్యంతో ఎంతమంది ప్రాణాలు పోయినా ఇరాన్ దేశ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు అమెరికాను ప్రతిఘటించటంతో అమెరికా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొందని అన్నారు. ఒక్క అమెరికా మాత్రమే కాకుండా ప్రపంచ దేశాలపై ఆర్థిక సంక్షోభం ఏర్పడి నిత్యవసర సరుకుల ధరలు, గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలు పెరిగి ప్రపంచ దేశాల ప్రజలపై పెను భారం మోపబడిందని అన్నారు. ప్రపంచ దేశాలలో యుద్ధాలు సృష్టి ఆయుధాలు అమ్ముకోవడమే ధ్యేయంగా పెట్టుకున్న అమెరికా నేడు ఆర్థిక సంక్షోభం ఏర్పడి కొట్టుమిట్టాడుతుందని అన్నారు. ప్రపంచ దేశాల దురాక్రమణ యుద్ధాల కారణంగా అమెరికా ప్రపంచ ప్రజల వ్యతిరేకగా మారిందని పేర్కొన్నారు. నేడు దేశంలో మోడీ సైతం ట్రంపు అడుగుజాడల్లోనే ప్రయాణిస్తూ ఆదాని అంబానీలను ప్రపంచ దేశాల పర్యటనలో తిప్పుతూ ఇది దేశ ప్రజల కోసమే అంటూ ఊదరగొడుతున్నాడని అన్నారు. మోడీ అధికారంలోకి రాకముందు ప్రపంచ దేశాల సంపన్నులలో 9 వ స్థానంలో ఉన్న ఆదాని నేడు రెండో స్థానంలోకి వచ్చే అంత సంపద వారికి ఎలా పెరిగిందని ప్రశ్నించారు. నేడు దేశంలో నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ల లీకేజీని ప్రోత్సహించి మోడీ ప్రభుత్వం లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందని అన్నారు. మోడీ ప్రభుత్వం అవినీతి పరులకు, గ్యాంగ్ రేపిస్టులకు అండగా ఉంటూ కుల,మత విభేదాలను సృష్టించి దేశంలో అల్లకల్లోలాలకు కారణమవుతుందని అన్నారు. దేశంలో బిజెపి పాసిధానికి వ్యతిరేకంగా బలమైన ప్రజాస్వామ్య ఉద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు డివిజన్ కార్యదర్శి శంకర్, సహాయ కార్యదర్శి ఆర్.బోసు, నవభూమి సీనియర్ జర్నలిస్ట్ తుమ్మలపల్లి ప్రసాద్,ఇల్లందు మండల కార్యదర్శి పూనెం కుమార్, ఇల్లందు మండల సహాయ కార్యదర్శి అజ్మీర బిచ్చ, ఏఐ యూకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆవుల కిరణ్ ,పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు యదల్లపల్లి సావిత్రి, నవోదయ జిల్లా అధ్యక్షులు బుర్ర రాఘవులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లెందు మండల నాయకులు జూకంటి గాంధీ, వాంకుడోత్ శంకర్, వెలుగు శాంతారావు,కాంపాటి ప్రసాద్, కోరం ముత్తక్క, దారావత్ దేవా,చాట్ల వెంకన్న కల్తి వెంకన్న, బానోత్ లస్కర్, బానోత్ వీరన్న మోడెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

- ప్రజావాణిలో వచ్చిన వినతులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి
- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**(దుర్గం నగేష్ ,ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), జూన్ 1**

ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి అర్జీని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరివితో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన జి. లక్ష్మి తనకు స్వంత ఇల్లు లేక కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని, ఇందిరమ్మ గృహం మంజూరు చేయాలని కోరగా, సంబంధిత అధికారులకు నివేదిక పంపించి అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన పద్మ తనకు ప్రస్తుతం సాధారణ రేషన్ కోటా మాత్రమే అందుతోందని, ఒంటరి మహిళగా అంత్యోదయ కార్డు కింద నెలకు 35 కిలోల బియ్యం మంజూరు చేయాలని వినతి సమర్పించారు. దీనిపై తహసీల్దార్‌కు విచారణ జరిపి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ మండలం నారాయణరావుపల్లె గ్రామానికి చెందిన గంధం రాములు తన నివాస గృహానికి సంబంధించిన ప్రహరీ గోడను ఎలాంటి నోటీసు లేకుండా కూల్చివేశారని, దీంతో రూ.3.50 లక్షల మేర నష్టం వాటిల్లిందని ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై ఎంపీడీవోకు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను నమోదు చేసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం అందించేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## నిర్మల్ జిల్లా యువకుడు భారత సైన్యంలోకి అగ్నివిర్ గా ఎంపిక

**(కపిల్ వాగ్మారే సిఆర్ కే,ప్రజా తీర్పు భైంసా) జూన్ 1**



నిర్మల్ జిల్లా కుబీర్ మండలం పార్డి (బి) గ్రామానికి చెందిన ధగం గణేష్ రావు భారత సైన్యంలో అగ్నివీర్ జిడిగా ఎంపికయ్యారు.చిన్న వయసులోనే దేశ సేవ చేయాలనే లక్ష్యంతో కఠోర సాధన చేసిన గణేష్ రావు విజయం,జిల్లాకుగర్వకారణంగా నిలిచింది.మహాగావ్‌లో నివాసం,ఉంటున్న గణేష్ రావు, తల్లిదండ్రులు ధగం సైనాథ్ పటేల్,ధగంవిజయా బాయిల ప్రోత్సాహంతోఈ ఘనత సాధించారు.ఆయన ఎంపిక వార్త తెలియగానే కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు గణేష్ రావునుఘనంగాసన్మానించి,ఆయన భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. దేశ రక్షణలో గణేష్ రావు కీలక పాత్ర పోషించాలని గ్రామ పెద్దలు ఆకాంక్షించారు.గణేష్ రావు విజయం, కష్టపడితే ఏదైనా,సాధించవచ్చని, నిరూపించిందని,నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు పేర్కొన్నారు.ఆయన తన నిబద్ధతతో ఈ లక్ష్యాన్ని చేరుకున్నారని తెలిపారు.

# వక్ఫ్ బోర్డు సమస్య పరిష్కారానికి చర్యలు వేగవంతం

### తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు,మల్కాజ్‌గిరి, మేడ్చల్ జిల్లా )జూన్ 1:**

మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలను ప్రభావితం చేస్తున్న వక్ఫ్ బోర్డు సమస్యపై మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, ప్రభావిత ప్రాంతాల కాలనీ సంఘాల ప్రతినిధులతో కలిసి తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజమాతుల్లా హుస్సేనీ ని వారి కార్యాలయంలో ఈరోజు కలిసి సమస్యలను వివరించారు.

2024 సంవత్సరంలో తెలంగాణ వక్ఫ్ బోర్డు పొరపాటున మల్కాజ్‌గిరి పరిధిలోని సర్వే నంబర్లు 3, 103, 104, 105 మరియు 144 నుండి 154 వరకు 22–ూ నిషేధిత ఆస్తుల జాబితాలో చేర్చడంతో న్యూ విద్యానగర్, ఓల్డ్ నేరెడ్మెట్, రాంబ్రహ్మనగర్, దేవినగర్ ఎక్స్‌టెన్షన్, దేవినగర్, సైనిక్ నగర్, సీతారాం నగర్ మరియు కృష్ణా నగర్ ప్రాంతాల్లో ఆస్తుల కొనుగోలు, అమ్మకాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ గెజెట్ నం.35 పార్ట్–×× (27.08.1987), గెజెట్ నం.37 పార్ట్–×× (13.10.2001) ప్రతులను పరిశీలించగా, అలాగే హైకోర్టులోని జ.=ూ. నం.5057/2008 కేసు ఆధారంగా సంబంధిత సర్వే నంబర్లు మల్కాజ్‌గిరికి కాకుండా ఉప్పల్ మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందినవని స్పష్టమైనట్లు ఎమ్మెల్యే వివరించారు. కాలనీ సంఘాల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఇప్పటికే ఐదు సార్లు తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్, సీఈఓలను కలిసి సమస్య తీవ్రతను వివరించి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. ఈరోజు జరిగిన సమావేశంలో కాలనీవాసుల ఆందోళనలను ఎమ్మెల్యే వక్ఫ్ బోర్డు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా, సయ్యద్ అజమాతుల్లా హుస్సేనీ సానుకూలంగా స్పందించారు. మల్లాపూర్ గ్రామానికి చెందిన సర్వే నంబర్లు పొరపాటున మల్కాజ్‌గిరి పరిధిలోని వక్ఫ్ జాబితాలో చేర్చబడినట్లు గుర్తించామని, వాటిని వెంటనే తొలగించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ విషయమై ఇటీవల మంత్రి శ్రీధర్ బాబు ని కలిసి చర్చించినట్లు, వక్ఫ్ బోర్డు సీఈఓతో కూడా మాట్లాడించినట్లు చైర్మన్ వెల్లడించారు. సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని, ప్రభావిత కాలనీవాసులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూ విద్యానగర్, ఓల్డ్ నేరెడ్మెట్, రాంబ్రహ్మనగర్, దేవినగర్ ఎక్స్‌టెన్షన్, దేవినగర్, సైనిక్ నగర్, సీతారాం నగర్, కృష్ణా నగర్ ప్రాంతాలకు చెందిన ఆస్తి యజమానులు, కాలనీ సంఘాల ప్రతినిధులు, మల్కాజ్‌గిరి కాలనీల సమైక్య జనరల్ సెక్రటరీ బి.టి. శ్రీనివాస్, రాఘవేంద్ర, బీఆర్ఎస్ నాయకులు మురుగేష్, చిన్న యాదవ్, బాబురావు, జంగా రాజు, శ్రీధర్, సంపత్ యాదవ్, శివసాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికులపై అజమాయిషీ ఆపాలి

- హెచ్ఎంఎస్ హెచ్చరిక

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు మంచిర్యాల) జూన్ 1**



మందమర్రి ఏరియాలోని కాసిపేట గని అధికారులు కార్మికులపై జులుం చెలాయిస్తూ బానిసలుగా చూస్తున్నారని కార్మికులంటే మీకు జీతగాళ్ల అనుకుంటున్నారా సింగరేణి సంస్థ అందరికీ బతుకుతెరువును కల్పిస్తుంటే అధికారులు మాత్రం దీన్ని మర్చిపోయి ఓనర్లుగా ప్రవర్తిస్తున్నారని తక్షణమే ఈ పద్ధతులు మార్చుకోకుంటే పై అధికారుల దృష్టికి ఈ అధికారుల దౌర్జన్యాలను తీసుకువెళ్లి సరైన సమాధానం చెప్పాల్సి ఉంటుందని ప్రజాస్వామ్యంలో కార్మికులతో సమావేశమయ్యే హక్కు ప్రతి సంఘానికి ఉంటుందని కేవలం గుర్తింపు సంఘాలకే అనుకూలంగా వ్యవహరిస్తూ మిగతా సంఘాలను విస్మరించటం హేయమైన చర్యగా వెంటనే ఈ పద్ధతులకు స్వస్తి పలకాలని లేనట్లయితే తమ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం అధికారులే కల్పిస్తున్నారని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి వేజ్ బోర్డు సభ్యులు కామ్రేడ్ రియాజ్ అహ్మద్ గని పై కార్మికులతో మాట్లాడుతూ తీవ్రంగా అధికారుల తీరును ఖండించారు. గనిలో కార్మికులకు డ్రిల్ బిట్స్, డ్రిల్ రాడ్స్, లైన్మెన్ లకు కీలలు, లాంటి పరికరాలను కూడా అందుబాటులో ఉంచడం లేదని పాత బిట్లనే ఇస్తూ పని జరగకపోతే బెదిరింపులకు దిగుతున్నారని మీకు పెన్నుల్లో ఇంకు అయిపోతేనే కొత్త పెన్నులు వాడతారు కదా బొగ్గు తీసే కార్మికులకు బిట్లు ఇవ్వకపోతే పనేలా చేస్తారని నిత్యం మన పనే బొగ్గు తీసే పని అయినప్పుడు వాటికి సంబంధించిన పరికరాలను ఇవ్వకుండా కార్మికుల మీద అజమాయసి చెలాయిస్తే పనులు జరుగుతాయా అని ఆయన ప్రశ్నించారు. మెడికల్ ఇన్వాలిడేషన్ ఎలాంటి షరతులు లేకుండా గతంలో మాదిరిగా కొనసాగించాలని పెండింగ్లో ఉన్న విజిలెన్స్ సమస్యలన్నింటిని తక్షణం పరిష్కరించాలని గనిపైన కార్మికులకు బెస్ట్ హాల్స్ నిర్మించాలని గని పై పని చేసే కార్మికులకు టైముకు నాణ్యమైన బూట్లు పనిముట్లు అందుబాటులో ఉంచాలని క్యాప్ లాంప్ లు కూడా సరిగా పనిచేయక కార్మికులు నిత్యం అవస్థలు పడుతున్నారని లేకపోతే కార్మికులు ఎలా పనిచేస్తారని ఆయన ప్రశ్నించారు ఎక్కువ గంటలు పని చేయించే పద్ధతి కొనసాగుతుందని దానికి సరైన వేతనాలు అమలు చేయడం లేదని మాన్ రైడింగ్ చైర్లకు అవసరమైన పరికరాలను అందుబాటులో ఉంచకుండా కుర్చీలను తగ్గిస్తూ డ్యూటీ అయిపోయిన కార్మికులు పైకి రావడానికి అనవసర సమయాన్ని వెచ్చిస్తున్నారని డిస్ట్రిబ్యూషన్ కు ముందు కార్మికుల చేత వెట్టిచాకిరి చేయిస్తూ లేట్ అయిందని కారణం చూపి మాన్ రైడింగ్ నిలిపేస్తున్నారని ఇది కార్మికులను ఇబ్బందులకు గురి చేయడం కాకుండ తీవ్రంగా కలచి వేస్తోందని శ్రమపడి కొనఊపిరితో ఉన్న కార్మికులు మీదికి రావాల్సిన సమయంలో ఇబ్బందులకు అధికారులు కావాలని గురిచేస్తున్నారని గుర్తింపు సంఘం కాల పరిమితి ముగిసిందని వెంటనే సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలని అంతవరకూ అన్ని కార్మిక సంఘాలను సమానంగా చూడాలని కొత్త వేజ్ బోర్డుకు సంబంధించిన చర్చలను త్వరగా కొనసాగించేందుకు చర్యలు చేపట్టాలని హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో గతంలోనూ మంచి వేతనాలను సాధించామని ఈసారి కూడా అంతకంటే మెరుగైన ఒప్పందం కోసం హెచ్ ఎం ఎస్ కృషి చేస్తుందని కార్మికులు కార్మిక హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న హెచ్ఎంఎస్ ను ఆదరించాలని దళారి సంఘాల వల్ల రోజు రోజుకు కార్మికుల సంఖ్య తగ్గుతూ విపరీతమైన పనిభారం మోపబడుతుందని విజిలెన్స్ పేరుతో కార్మికులను వేధించే చర్యలను వెంటనే మానుకొని సింగరేణిలో ట్రైనింగ్ పూర్తి చేసి ఉద్యోగం కోసం వేచి చూస్తున్న డిపెండెంట్లందరికీ తక్షణం ఉద్యోగంలోకి తీసుకోవాలని మొన్నటి మెడికల్ ఇన్వాల్యుయేషన్ లో భాగంగా హైదరాబాద్ కు రెఫరల్ చేయబడ్డ కార్మికుల అందర్నీ ఇన్వాల్యుడేషన్ గా ప్రకటించాలని బోర్డు కోసం ఎదురుచూస్తున్న కార్మికులందరికీ సమన్యాయం అందించేందుకు తక్షణం మెడికల్ బోర్డు నిర్వహించాలని సింగరేణి నష్టాల పాలు చేస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సింగరేణి విభాగం అధ్యక్షులు తిప్పారపు సారయ్య, కేంద్ర ఉపాధ్యక్షులు పార్వతి రాజిరెడ్డి, కార్యదర్శి వెల్ది సుదర్శన్, ఒజియార్ ఎర్ర శ్రీనివాసరెడ్డి మందమర్రి ఏరియా ఉపాధ్యక్షులు సిద్దంశెట్టి సాజన్, కేంద్ర నాయకులు భువనచంద్ర, ఫిట్ కార్యదర్శి సర్దార్ ప్రీత్ పాల్ సింగ్, ఏరియా నాయకులు కార్తీక్, నవీన్, శ్రావణ్ రెడ్డి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.



# వడ్ల కొనుగోలు కేంద్రంలో రైతుల అవస్థలు

## వడ్లు కొనుగోలు చేయకపోతే టీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన

**రామడుగు, జూన్ 01 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలంలోని తిర్మలపూర్ గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని టీఆర్ఎస్ నాయకులతో కలిసి సీనియర్ నాయకులు నాగి శేఖర్ సోమవారం సందర్శించి రైతుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన నాయకులు, రెండు నెలల క్రితమే వడ్లను కొనుగోలు కేంద్రానికి తీసుకొచ్చినప్పటికీ ఇప్పటివరకు కొనుగోలు ప్రక్రియ పూర్తికాకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. జూన్ 1వ తేదీ వచ్చినా కేంద్రంలో సుమారు 60 శాతం వడ్లు పేరుకుపోయి ఉండగా, లారీలు అందుబాటులో లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండలకు వడ్లు ఎండిపోయి, గాలులకు ధాన్యం ఎగిరిపోవడంతో రైతులు భారీ నష్టాలు చవిచూస్తున్నారని పేర్కొన్నారు. వడ్లు ఎక్కువ కాలం నిల్వ ఉండటంతో బరువు తగ్గి రైతులకు నష్టం జరుగుతోందన్నారు. ప్రతి క్వింటాల్‌కు సుమారు 10 కిలోల వరకు కటింగ్ వేస్తుండటంతో పాటు, ఒక్కో బస్తాకు రూ.3 చొప్పున లారీ యజమానులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తూకాల్లో కూడా అక్రమాలు జరుగుతున్నాయని, రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు తిర్మలాపూర్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి తక్షణమే లారీలను ఏర్పాటు చేసి వడ్ల కొనుగోళ్లు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బక్కశెట్టి శ్రీనివాస్, తడగొండ రాజు, మాజీ ఉపసర్పంచ్ పన్యాల మహేందర్, తడగొండ అజయ్, పన్యాల విద్యాసాగర్, కటకం శ్రీనివాస్, ఎండీ అజీజ్ కుమార్, రైతులు బక్కశెట్టి రాజేశం, పాదం వెంకటేశం, బండారి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్

- శాంతియుతంగా నిరసన తెలిపితే అక్రమ అరెస్టులా?
- వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్న మాజీ సర్పంచ్ లు

**చిగురుమామిడి జూన్ 01 ప్రజా తీర్పు**



గ్రామ పంచాయతీలకు సంబంధించిన పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి వెళ్లేందుకు ప్రయత్నించిన మాజీసర్పంచ్ లను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధాలకు గురి చేయడం దారుణమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ... తెల్లవారుజామునే చిగురుమామిడి సర్పంచుల ఫోరం మాజీమండల అధ్యక్షుడు జక్కుల రవీందర్ ను,మాజీ సర్పంచ్ బోయిని శ్రీనివాస్,బెజ్జంకి లక్ష్మణ్, ముప్పిడి నరసింహారెడ్డి తదితర గ్రామాలకు చెందిన మాజీసర్పంచులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. తమ పదవి కాలంలో గ్రామ అభివృద్ధి కోసం అప్పులు తెచ్చి అనేక అభివృద్ధి పనులు చేపట్టి పనులు పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు బిల్లులు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అంజయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని శాంతియుతంగా నిరసనకు వెళుతున్న సర్పంచులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో సర్పంచ్ ల ఉద్యమాన్ని అనచలేరని,న్యాయబద్ధంగా వారికి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు.ఎన్నికలకు ముందు అధికారంలోకి రాగానే పెండింగ్ బిల్లులను విడుదల చేస్తామని హామీలు ఇచ్చి,గెలిచి గద్దెనెక్కాక మాజీసర్పంచులు ఎన్నిసార్లు వినతి పత్రాలు అందజేసిన స్పందించకపోవడం బాధాకరం అని అన్నారు.మాజీసర్పంచుల పదవీకాలం పూర్తయి దాదాపు 32నెలలు పూర్తయినప్పటికీ పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, ఇది సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ సందర్భంగా సర్పంచుల ఫోరం మాజీమండల అధ్యక్షుడు జక్కుల రవీందర్ మాట్లాడుతూ.. అప్పులు చేసి మరీ గ్రామాల్లో పనులు పూర్తి చేశామని,ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడంతో వడ్డీలు కట్టలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే తమ పెండింగ్ బిల్లును విడుదల చేయాలని ఈ సందర్భంగా కోరారు.

# రైల్వే స్టేషన్‌లో పోలీసుల విస్తృత తనిఖీలు

- మత్తు పదార్థాల రవాణాపై కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఉక్కుపాదం

**జమ్మికుంట జూన్ 01 ప్రజాతీర్పు**



కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం జారీ చేసిన ప్రత్యేక ఆదేశాల మేరకు, జమ్మికుంట రైల్వే స్టేషన్‌లో పోలీసు అధికారులు అత్యంత అప్రమత్తతతో విస్తృత తనిఖీలు నిర్వహించారు. సమాజంలో రోజురోజుకూ పెరిగిపోతున్న గంజాయి, ఇతర ప్రమాదకర మత్తు పదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక నిఘా చర్యలు చేపట్టారు. జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ నేతృత్వంలో, ఎస్ఐ రవి , పోలీస్ సిబ్బందితో కూడిన బృందం రైల్వే స్టేషన్‌ను చుట్టుముట్టి తనిఖీలు ప్రారంభించింది. ఈ సోదాల్లో భాగంగా ప్రత్యేకంగా శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్ బృందాన్ని కూడా రంగంలోకి దించారు. రైల్వే స్టేషన్ ప్రధాన ప్రాంగణం, ప్రయాణికులతో రద్దీగా ఉండే ప్లాట్‌ఫారాలు, రైళ్ల కోసం వేచి ఉన్న ప్రయాణికుల వ్యక్తిగత సామాన్లు, బ్యాగులను పోలీసులు క్షుణ్ణంగా అణువణువూ పరిశీలించారు.రైల్వే మార్గాల ద్వారా ఇతర ప్రాంతాల నుండి మాదక ద్రవ్యాలు సులభంగా రవాణా అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున, అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను, గుర్తుతెలియని వస్తువులను నిశితంగా గమనిస్తూ ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా వెల్లడించారు.ఈ విస్తృత తనిఖీల అనంతరం సీఐ రామకృష్ణ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ, మత్తు పదార్థాల అలవాటు అనేది నేటి యువత ఉజ్వల భవిష్యత్తును, వారి కుటుంబాల ఆనందాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తుకు వెన్నెముక లాంటి యువత గంజాయి, డ్రగ్స్ వంటి ప్రాణాంతక మాదక ద్రవ్యాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని, ఆ దిశగా తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రవర్తనపై నిరంతరం నిఘా ఉంచాలని సూచించారు. సమాజంలో ఎక్కడైనా, ఎవరైనా మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడుతున్నా లేదా రహస్యంగా వాటిని రవాణా చేస్తున్నా ఆ సమాచారాన్ని ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు చేరవేయాలని ఆయన ప్రజలను కోరారు.సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా రహస్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. కేవలం పోలీసుల చర్యల వల్లే కాకుండా, ప్రజలందరి బాధ్యతాయుతమైన సహకారంతోనే సమాజం నుండి మాదక ద్రవ్యాల సంపూర్ణ నిర్మూలన సాధ్యమవుతుందని అధికారులు స్పష్టం చేశారు. యువతను తప్పుదోవ పట్టించే ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు రానున్న రోజుల్లో కూడా రైల్వే స్టేషన్లతో పాటు రద్దీ ప్రాంతాల్లో ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరాయంగా కొనసాగుతాయని పోలీసులు గట్టిగా హెచ్చరించారు.




# చలో హైదరాబాద్ కు వెళ్లకుండా బ్రేక్.!

## ప్రభుత్వం తీరుపై" పేట "మాజీ సర్పంచుల ఆగ్రహం

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 1 (ప్రజా తీర్పు )**

గ్రామ పంచాయతీల అభివృద్ధి పెండింగ్ బిల్లులను రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన నిధులు, హకుల కోసం ప్రభుత్వానికి వినతిపత్రం అందించేందుకు మంగళవారం చేపట్టిన 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. హైదరాబాద్ వెళ్లకుండా అశ్వారావుపేట మండలంలో ఎక్కడికక్కడ మాజీ సర్పంచ్‌లను కట్టడిచేశారు. తెల్లవారుజామునే ఇండ్లకు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల నిర్బంధంపై మాజీ సర్పంచ్‌లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తమకు రావాల్సిన బిల్లులను అడగడం కూడా నేరమేనా? అని ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్‌కు వెళ్లేందుకు సిద్ధమైన బీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్‌లను అశ్వారావుపేట మండల వ్యాప్తంగా పోలీసులు నిర్బంధించారు. సోమవారం తెల్లవారుజామున వారి ఇండ్లకు వెళ్లి అరెస్టు చేసి, పేట పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. సందర్భంగా అశ్వారావుపేట మాజీ సర్పంచ్ లు నారం రాజశేఖర్,సాధు జోస్నాబాయి,సోమిని శివశంకర్ ప్రసాదు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలు చేయడం హేయమైన చర్యగా పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులకు సంబంధించిన నిధులు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# నాచారం ఐ ఐ సి టీ వద్ద రోడ్డు విస్తరణకు చర్యలు: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**(వినోద్, ప్రజా తీర్పు, ఉప్పల్, మేడ్చల్ జిల్లా)జూన్ 01:-**

నాచారం ప్రధాన రహదారిపై హబ్సిగూడ నుంచి నాచారం వైపు వెళ్లే మార్గంలో ఉన్న ఐ ఐ సి టీ ఇన్‌స్టిట్యూట్ మరియు ఐ ఐ సి టీ క్వార్టర్స్ మధ్యనున్న బాటిల్‌నెక్ రోడ్డు సమస్య పరిష్కారానికి కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ సమస్యపై గత కొంతకాలంగా నిరంతరం కృషి చేస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రయత్నాల ఫలితంగా, ప్రస్తుతం ఉన్న రహదారికి ఇరువైపులా సుమారు 20 అడుగుల చొప్పున స్థలం ఇవ్వడానికి సానుకూలంగా ఉన్నట్లు ఐ ఐ సి టీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే, పెరుగుతున్న జనాభా, విద్యాసంస్థల వాహనాల రద్దీ, అలాగే చర్లపల్లి రైల్వే స్టేషన్ ఏర్పాటుతో ఈ ప్రాంతంలో రోజురోజుకు ట్రాఫిక్ ఒత్తిడి మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ ప్రకారం రహదారి మధ్య నుంచి తగిన వెడల్పుతో పూర్తి స్థాయి రోడ్డు విస్తరణ చేపట్టాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఐ ఐ సి టీ డైరెక్టర్‌ను కోరారు. ఈ ప్రతిపాదనపై కేంద్ర కార్యాలయానికి నివేదిక పంపించి తదుపరి చర్యలు చేపడతామని డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగించి, నాచారం--హబ్సిగూడ మార్గాన్ని ట్రాఫిక్ రహితంగా మార్చేందుకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి కొనసాగుతోంది.



# ఎమ్మెల్యే నిధుల ద్వారా మంజూరైన ఇండ్ల పత్రాలు పంపిణీ, గృహప్రవేశాలు హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి

**(వంజరపు) ఎల్లం ప్రజా తీర్పు ప్రతినిధి మాసాయిపేట్ )జూన్ 1.**

మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో ఎమ్మెల్యే నిధుల ద్వారా నూతన భవనాల మంజూరు పత్రాలను సోమవారం నాడు మాసాయిపేట మండల కేంద్రంలోని లబ్ధిదారులకు అందజేసిన నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అనంతరం పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లు రిబ్బన్ కట్ చేసి ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన అవకాశాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మాసాయిపేట, రామంతపూర్, హకీంపేట్ గ్రామాల లబ్ధిదారులకు మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పంపించేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ అధ్యక్షులు మండల అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి తో పాటు సీనియర్ నాయకులు మాసాయిపేట సర్పంచ్ వీరన్న గారి కృష్ణారెడ్డి, మరియు వివిధ గ్రామ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు సర్పంచ్లు కార్యకర్తలు భారీగా పాల్గొనగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు వివిధ ప్రభుత్వ శాఖల సంబంధించిన ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

# వాణిజ్య సిలిండర్‌పై రూ.53.50 వడ్డన



కేంద్రం మరోసారి సామాన్యులపై గ్యాస్ పిడుగు వేసింది. దేశవ్యాప్తంగా రెస్టారెంట్లు, హోటళ్లు, క్యాటరింగ్ వ్యాపారాలపై అదనపు భారం వేస్తూ జూన్ 1 నుంచి వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 53.50 పెరిగింది. నెల ప్రారంభంలో జరుగుతున్న మార్పుల పరంపరలో భాగంగా ఈ ధరల సవరణ అమల్లోకి వచ్చింది. దేశ రాజధాని ఢిల్లీలో 19 కిలోల వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ. 3,071.50 నుంచి రూ. 3,113.50కి చేరుకుంది. దేశంలోనే అత్యధికంగా కోల్‌కతాలో వాణిజ్య ఎల్‌పీజీ ధర రూ.53.50 పెరుగగా, ముంబైలో రూ.43.50, చెన్నైలో రూ.46 చొప్పున పెరిగింది. తాజా పెంపుతో ఆహార, క్యాటరింగ్ సర్వీసుల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని పరిశ్రమ పరిశీలకులు తెలిపారు. పెరిగిన ఇంధన ధరలను వాణిజ్య సంస్థలు వినియోగదారులకు బదిలీ చేస్తున్నందున రెస్టారెంట్లు, హోటళు ,, క్యాటరింగ్ సర్వీసులు మరింత భారం కానున్నాయి.



# బీర్పూర్ మండలము లో ఖేత్ బచావో అభియాన్

(సేవ్ ఫార్మ్స్)రైతు అవగాహన సదస్సులు.

**బీర్పూర్, జూన్ 01 (ప్రజా తీర్పు)**

బీర్పూర్ మండలంలోనిఇంద్రానగర్ గ్రామపంచాయతీ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తేదీ 01/06/2026 నుండి 30/06/2026 వరకు అన్ని మండలములోని అన్ని గ్రామ పంచాయతీలలో ఖేత్ చావోఅభియాన్‌లిఅవగాహన సదస్సులునిర్వహిస్తున్నాము.అందులో భాగంగా ఈరోజు ఇంద్రానగర్ గ్రామపంచాయతీ లో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన,ఏ ఓ. తిరుపతి ఆధ్వర్యంలో రైతులకు ఖేత్ బచావో అభియాన్" పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ముఖ్యంగా రైతులకు నేల సంరక్షణ పద్ధతులు.భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం యూరియా వాడకం తగ్గింపు నేలలో పోషకాల పెంపుదల రసాయన ఎరువులు తగ్గింపు సేంద్రియ ఎరువులు వాడకం, బయో ఎరువుల వాడకం పెంపుప్రకృతి, సేంద్రీయ వ్యవసాయం వైపు మొగ్గు చూపేలే చేయడం ఏక పంట కాకుండా పంట మార్పిడి,అంతర పంటల సాగు ఆయిల్ పామ్ సాగు వరి కొయ్యలు కాల్చకుండా కుళ్ళింప చేసే పద్ధతులు డిమాండ్ ఉన్న సన్నరకాల సాగు మొదలైన వాటి గురించి రైతులకు ఏఓ అవగాహనకల్పించారూ.ఈకార్యక్రమంలో ఇంద్రా నగర్ గ్రామ సర్పంచ్ వర్డ్ సభ్యులు, గ్రామ రైతులు ఏఈఓ లు వడ్లురీ శిరీషఅయ్యోరీ వినోద్ పాల్గొన్నారు.




## ధర్మపురి మండలానికి చెందిన వెలుగు గంగాధర్ కు తెలంగాణ గళం దినపత్రికలో ఉత్తమ జర్నలిస్టుగా అవార్డు

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్01**

జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం గాదేపల్లి గ్రామానికి చెందిన వెలుగు గంగాధర్ తెలంగాణ గళం దినపత్రికలో ధర్మపురి నియోజకవర్గ విలేకరుల పత్రికకు చేసిన సేవలకు గాను తెలంగాణ గళం దినపత్రిక తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా ఉత్తమ విలేకరు అవార్డు అందుకోవడం జరిగింది. ఇలా అవార్డు రావడానికి నియోజకవర్గం లోని ప్రజలు అన్ని పార్టీల నాయకులు సహకారం వాళ్ళని ఈ అవార్డు వచ్చినాదని తెలంగాణ గళం దినపత్రిక సంస్థకు మరియు నియోజకవర్గం ప్రజలకు కృతజ్ఞతలు.

# పేటలో ఘనంగా ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశాలు

**భద్రాద్రి కొత్తగూడెం రూరల్, జూన్ 1, (ప్రజా తీర్పు )**



అశ్వారావుపేట మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ గృహప్రవేశాలు ప్రజా ప్రతినిధులు, అధికారుల సమక్షంలో లబ్ధిదారుల ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయా గ్రామపంచాయతీల స్థానిక సర్పంచ్ లు,మండల అధికారులు , మండల కాంగ్రెస్ పార్టీ నాయుకులు, పంచాయతీ కార్యదర్శిలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమవుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతి, గ్రామీణాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# తెలంగాణ ద్రోహి పవన్ కళ్యాణ్

## విలేకరుల సమావేశంలో పవన్ కళ్యాణ్ పై ఫైర్ మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ జూన్ 01 ప్రజా తీర్పు**



తెలంగాణలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడి, తెలంగాణ వాతావరణ కలుషితం చేయాలని బీజేపీ తో లోపాయకారి ఒప్పందం చేసుకొని పవన్ నటన ప్రదర్శిస్తున్నాడని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... తెలంగాణ మీద విషం కక్కి తెలంగాణ ప్రజల చూపు పడితే కోనసీమ కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయని చెప్పిన పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని వార్నింగ్ ఇచ్చారు. ఒకవైపు తెలంగాణలో జూన్ 2న ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకుంటుంటే మరొకవైపు నవనిర్మాణ సభ పేరిట తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం దెబ్బతీసేలా మాట్లాడి బీజేపీ ఎజెండా మోయడానికి ప్రయత్నిస్తున్నాడని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొంటే మాకు అభ్యంతరం లేదు. కానీ ఇక్కడ నవ నిర్మాణ సభ పెడితే తీవ్రంగా ఆక్షేపిస్తామన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ను ప్రతి తెలంగాణ బిడ్డ గొప్ప పండగల జరుపుకుంటారని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ వేడుకల్లో పాల్గొనాలి అనుకుంటే ఎవరైనా పాల్గొనవచ్చు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా చేయలేనిది ఇక్కడికి వచ్చి నవనిర్మాణ సభ పెడితే ఎవరు వినడానికి సిద్ధంగా లేరన్నారు. తెలంగాణలో విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడి తెలంగాణ వాతావరణాన్ని కలుషితం చేయాలని బీజేపీ తో లోపాయకారి ఒప్పందం చేసుకొని పవన్ కళ్యాణ్ ఈ నటన ప్రారంభించాడని ఎద్దేవా చేశారు. బీజేపీ రెమ్యూనరేషన్ ఇస్తే ఇక్కడికి రాలేదని కొండగట్టు అంజన్న మీద ప్రమాణం చేసి పవన్ కళ్యాణ్ చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణకు అన్ని రాష్ట్రాలతో సత్సంబంధాలు ఉన్నాయి. అస్సాం కంటే ఆంధ్రప్రదేశ్ తోనే సత్సంబంధాలు ఉండాలని కోరుకుంటాం. తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు పోరాట యోధులను గుర్తించాలని ప్రభుత్వం కమిటీ వేసి ముందుకు పోతుంది. ప్రభుత్వం కూడా గుర్తించి గౌరవించాలని కార్యక్రమం చేస్తున్నది. ఇలాంటి సమయంలో తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన పవన్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు ఇక్కడ ఎందుకు సభ పెడుతున్నారని ప్రశ్నించారు? గుజరాత్, కేరళ, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు లో ఎందుకు నవ నిర్మాణ సభ పెట్టడం లేదన్నారు. పవన్ కళ్యాణ్ పైసలు ఇస్తే ఏ నటన చేయమంటే ఆ నటన చేస్తాడు. సినిమా నటులు ఏమైనా మాట్లాడవచ్చు, కానీ తెలంగాణపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం. మా తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని గాయపరిచేలా మాట్లాడిన వ్యక్తిని సహించం అన్నారు. ఇది ప్రజాస్వామ్య దేశం. తెలంగాణ ప్రజా ప్రభుత్వం నడుస్తుంది. ఇక్కడ ఎవరైనా సభలు సమావేశాలు పెట్టుకోవచ్చు . కానీ హైదరాబాద్ లో పవన్ కళ్యాణ్ నవనిర్మాణ సభ పేరిట సభ పెట్టడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో చెప్పాలన్నారు. బీజేపీ కి తెలంగాణను తాకట్టు పెట్టడమే మీరు స్థాపించే నవనిర్మాణమా? అని వ్యంగంగా అన్నారు. మీకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆశీర్వదించి అధికారం ఇచ్చారు. అక్కడ చూపించండి మీ నవ నిర్మాణము. కన్న తల్లికి గాజులు కొనలేనివాడు పినతల్లికి వడ్డానం చేస్తాడని సామెత ఉంది. అట్లా ఉంది పవన్ కళ్యాణ్ తీరు. మీ బాస్ మోడీని మెప్పించడానికి తెలంగాణ లో సభ పెడుతున్నారా? తెలంగాణలో సభ ఏర్పాటు చేయాలి. నాలుగు రెచ్చగొట్టే మాటలు మాట్లాడాలి. ఇక్కడ జనాలు తన్నుకు చావాలి. ఇదేనా మీ పవనిజం అని ప్రశ్నించారు? అణువణువునా తెలంగాణ వ్యతిరేకతను నింపుకున్న పవన్ కళ్యాణ్ మొదట తెలంగాణ వాదులకు క్షమాపణ చెప్పాలి. తెలంగాణ ద్వేషి. ఇక్కడ విద్వేష రాజకీయాలు చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. తెలంగాణలో బీజేపీ పప్పులు ఉడకక ఏజెంట్ గా దొడ్డి దారిన పవన్ కళ్యాణ్ ను ఇక్కడికి పంపిస్తున్నారని, హీరోగా అభిమానిస్తాం కానీ, రాజకీయ నాయకుడిగా తెలంగాణ వ్యతిరేకిగా నిలదీస్తామన్నారు. చేగువేరా టీ షర్టుతో ప్రారంభమైన పవన్ ప్రస్థానం ప్రజల చేత చీకొట్టుకునే స్థాయికి తెచ్చుకున్నాడని విమర్శించారు. తెలంగాణలో సభ పెట్టి ఉద్ధరించేది ఏమీ లేదు. ఏపీ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నారు వెళ్లి ఆదుకో అని సలహా ఇచ్చారు. విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేస్తుంటే గుడ్లు అప్పగించి చూసావు, కృష్ణపట్నం గంగవరం పోర్టులు కట్టబెట్టిన మోడీని ప్రశ్నించని చేతగానితనం నీది, దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరుగుతుంటే మాట్లాడలేదు, జనగణనలో కుల గణన చేపట్టకపోతే నోరు మెదపలేదు. దేశంలో నిరుద్యోగం పెరుగుతుంది. నిరుద్యోగులంతా ఇబ్బంది పడుతున్నారు. మీ ఫ్యాన్స్ చాలామంది నిరుద్యోగులే ఉన్నారు. చేతనైతే వారికి ఉద్యోగాలు ఇప్పించు అని మండిపడ్డారు.

## హుస్నాబాద్ మున్సిపాలిటీని వరించిన ఉత్తమ పర్యావరణ పురస్కారం

**హుస్నాబాద్ జూన్ 01 ప్రజాతీర్పు**



హుస్నాబాద్ మున్సిపాలిటీకి 2026 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఉత్తమ పర్యావరణ పనితీరు పురస్కారం లభించింది. దీంతో మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు హుస్నాబాద్ పాలకవర్గం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం హుస్నాబాద్ సూర్యాపేట మున్సిపాలిటీలు మాత్రమే ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపిక కావడం జరిగిందని, ఇందులో హుస్నాబాద్ ఎంపిక కావడం పట్టణ ప్రజలకు గర్వకారణం అని తెలియజేశారు. వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్య పరిరక్షణ, హరిత అభివృద్ధి, పర్యావరణ సంరక్షణ కార్యక్రమాల అమలులో హుస్నాబాద్ మున్సిపాలిటీ అధికారులు ప్రజాప్రతినిధులు పారిశుద్ధ్య కార్మికులు స్వచ్ఛంద సంస్థలు సమిష్టిగా చేసిన కృషికి ఈ అవార్డు నిదర్శనం గా నిలిచిందన్నారు. కాగా ఈ పురస్కార ప్రధానోత్సవం 2026 జూన్ 5న తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి హైదరాబాదులోని సనత్ నగర్ లో ఈ అవార్డు అందుకోనున్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలో పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ చేపట్టిన కార్యక్రమాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడం ఆనందదాయకం అని తెలియజేస్తూ మంత్రి ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు మరియు పారిశుధ్య కార్మికులు హుస్నాబాద్ పట్టణ ప్రజలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## త్వరలో ఇథనాల్ స్టవ్‌లు! వాణిజ్య ఎల్పీజీకి ప్రత్యామ్నాయం

వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ వినియోగదారులకు త్వరలో ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. త్వరలోనే ఇథనాల్ ఆధారిత వంట పొయ్యిని అందుబాటులోకి తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. గ్రెయిన్ ఇథనాల్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (జీఈఎంఏ) ప్రెసిడెంట్ సీకే జైన్ మాట్లాడుతూ.. ఇథనాల్ తయారీదారులు వాణిజ్య అవసరాల కోసం ఈ వంట పొయ్యిపై పని చేస్తున్నారని, దీనికి సంబంధించిన ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పించారని తెలిపారు. పంపిణీ, రీఫిల్లింగ్ వంటి కొన్ని ప్రారంభ సవాళ్లు ఉన్నాయని, వాటిపై ప్రస్తుతం పని జరుగుతున్నదని, అవి పరిష్కారం అయిన తర్వాత వాణిజ్యపరంగా దీనిని ఉపయోగించడం ప్రారంభించవచ్చని అన్నారు.




## జనసేన అధినేతను వెధవ అనడం సభ్యత లేని మాటలు

- పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసే మంత్రి పొన్నం ప్రభాకర్ ఖబర్ధార్

**హుస్నాబాద్ జూన్ 01 ప్రజా తీర్పు**

జనసేన అధినేతను మంత్రి పొన్నం ప్రభాకర్, వెధవ అనడాన్ని జనసేన నాయకులు ఖండించారు. హుస్నాబాద్ నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తగరపు శ్రీనివాస్ మీడియా సమావేశం ఏర్పాటు చేసారు. హుస్నాబాద్ శాసనసభ్యులు,మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలపై స్పందిస్తూ, అనుక్షణం కాంగ్రెస్ నాయకులు అధినేత పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. జనసేనానిని వెదవ అంటూ పొన్నం ప్రభాకర్ మాట్లాడిన సభ్యతలేని మాటలు మేము మాట్లడవచ్చని, కాని మా నాయకుడు మాకు నేర్పిన సభ్యత, సంస్కారం వల్ల మేము మాట్లాడలేకపోతున్నామని అన్నారు. తెలంగాణపై అనుక్షణం విషం కక్కుతున్న పవన కళ్యాణ్ అని తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదన్నారు. పవన్ కళ్యాణ్ తెలంగాణకు వ్యతిరేకంగా ఎప్పుడు, ఎక్కడ మాట్లాడలేదన్నారు. అనేక సందర్భాల్లో ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేసిన సభల్లో, సమావేశాల్లో తెలంగాణ ఉద్యమ పోరాట పటిమ గురించి ఆంధ్రావాళ్ళు ఎంతో నేర్చుకోవాలని అనేకసార్లు మాట్లడడం జరిగిందన్నారు. తెలంగాణకు వరదలు వచ్చినప్పుడు, కరోనా సమయంలో తెలంగాణ ప్రభుత్వానికి సహాయం అందించారు. ఇటీవల టీటీడీ బోర్డు ద్వారా రూ. 35.19 కోట్లను మంజూరు చేయించారని అన్నారు. ఏనాడైన ఒక్క రూపాయి సాయం చేయని పొన్నం ప్రభాకర్ మా అధినేత పవన్ కళ్యాణ్ పై వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ ఎవరి సొత్తు కాదని, కాంగ్రెస్ సొత్తు అసలే కాదన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ అంతరించి పోతున్న కొద్ది మతి తప్పి మాట్లాడుతున్నారని అన్నారు. మీ ప్రభుత్వం చేస్తున్న పరిపాలన యావత్తు తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి ఖాయమన్నారు.

## జూన్ 1 నుండి జూన్ 8 వరకు నిర్వహించే

# ప్రచార ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయండి

- ఎంసీపీఐయూ పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ పిలుపు

**(వి.వెంకటేష్,ప్రజా తీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 1**

ఎం సి పి ఐ యు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజలింగ్ కి వినతి పత్రం అందజేత సోమవారం ఏం సిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ రాజలింగ్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది అనంతరం జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ గౌరవనీయ భారత రాష్ట్రపతి కి మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తాసిల్దార్ ద్వారా వినతి పత్రం సమర్పించడం జరిగింది దీంట్లో ముఖ్య ఉద్దేశం ఏంటంటే కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాల కారణంగా నేడు భారత ప్రజలు, రైతులు, కార్మికులు మరియు ఆదివాసులు తీవ్రమైన సామాజిక ఆర్థిక మరియు పర్యావరణ సవాళ్లను ఎదుర్కొంటున్నారని ఈ విధానాలు,ఆకాశన్నంటుతున్న నిరుద్యోగం, ద్రవయోల్బనం, నిత్యవసర వస్తువుల ధరలు, పెరుగుతున్న దనిక పేదల అంతరం, పారిశ్రామిక యూనిట్ల మూతపడటం వ్యవసాయ సంక్షోభం మరియు పర్యావరణ పరిరక్షణ లేకపోవడం వల్ల ప్రకృతి వైపరీత్యాలకు కారణమయ్యాయని మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ కేంద్ర కమిటీ ఈ క్రింది డిమాండ్ల పత్రంలో జూన్ 1 నుండి 7 వరకు నిరసన వారని పాటిస్తోందని తెలియజేస్తున్నాం

**ఎం సిపిఐయు పార్టీ కేంద్ర కమిటీ డిమాండ్స్**

1, సామాన్య ప్రజలపై భారీ ఆర్థిక భారాన్ని మోపి, చమురు కంపెనీలకు ప్రయోజనం చేకూర్చే పెట్రోల్, డీజిల్, సహజ వాయువు మరియు ఎరువుల ధరల పెంపును,ఉపసంహరించుకోవాలి

2, ఈ రోజుల్లో ఆకాశన్నంటుతున్న నిరుద్యోగం మరియు ద్రవయోల్బనాన్ని నియత్రించాలి, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతిని అందించాలి లేదా వారికి ఉపాధి అవకాశాలను కల్పించాలి

3 అమెరికాతో ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం నుండి వ్యవసాయ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు, పండ్లు మరియు కూరగాయలను మినహాయించాలి



4, కనీస మద్దతు ధర ( ఎం ఎస్ పి ) కు చట్టబద్ధమైన హోదా కల్పించాలి మరియు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ ఫార్ములా సీ2 ప్లస్ 50% ప్రకారం ప్రభుత్వమే కొనుగోలు చేసేలా హామీ ఇస్తూ, పండ్లు మరియు కూరగాయలతో సహా అన్ని వ్యవసాయ ఉత్పత్తులను కనీస మద్దతు ధరను ప్రకటించాలి

5, కనీసం మద్దతు ధర కంటే తక్కువకు చేసే ఏ కొనుగోలు నైనా శిక్షార్హమైన నేరంగా పరిగణించాలి

6,వ్యవసాయ ఖర్చులు మరియు ధరల కమిషన్( సి ఎ సి పి ) చట్టబద్ధమైన సంస్థగా మార్చాలి

7,44 కార్మిక చట్టాలను రద్దు చేసిన, కార్మిక వ్యతిరేకమైన నాలుగు కార్మిక చట్టాలను రద్దుచేసి, అమలు చేయకూడదు,

8,కార్మికులకు, రైతులకు 60 ఏళ్లు నిండిన తర్వాత నెలకు రూపాయలు 20 వేల చొప్పున సామాజిక భద్రత కల్పించాలి,

9, రైతులు మరియు వ్యవసాయ కార్మికుల మొత్తం రుణాన్ని మాఫీ చేయాలిలి

10,ఓటరు హక్కును పరిరక్షించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి,

11,మహిళలు, ఆదివాసీలు, మరియు అణగారిన వర్గాల పై జరుగుతున్న అత్యాచారాలు, లైంగిక దాడులు మరియు హత్యలను అరికట్టాలి, రాజకీయ అధికారంతో సంబంధం లేకుండా దోషులను శిక్షించాలి

12,రాజ్యాంగ ప్రాథమిక హక్కులను పరిరక్షించాలి మరియు రాజకీయ లబ్ధి కోసం ఈ డి, సిబిఐ మరియు ఇతర సంస్థలను దుర్వినియోగం చేయడాన్ని అరికట్టాలి,

13,నీట్ పేపర్ లీకేజీ, సీబీఎస్ఈ మూల్యాంకన కుంభకోణాలపై సంబంధిత మంత్రి రాజీనామా చేసేలా ఆదేశించి, దోషులను శిక్షించాలి,

14,గ్రామీణ నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు, విబి,జి ఆర్ఏ ఎమ్ జి నీ రద్దుచేసి, దాని స్థానంలో ఆమెతో కూడిన పని మరియు పెరిగిన వేతనలతో కూడిన పటిష్టమైన ఎంజిఎన్ఆర్ ఈజీఏను ప్రవేశపెట్టాలని డిమాండ్

15,ఉత్తర ప్రదేశ్ పారిశ్రామిక ప్రాంతాలలో తమ న్యాయమైన డిమాండ్ల కోసం నిరసన తెలిపిన కార్మికులను వేధించకుండా, వారికి న్యాయం జరగాలి. 16,ఇరాన్, వెనిజులాల పై అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమాను మరియు క్యూబా పై దాడి చేస్తామన్న బెదిరింపులను ఖండించాలి ఇవన్నీ కూడా డిమాండ్లు నెరవేర్చాలని ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో ఆరేపల్లి రమేష్, రాజశేఖర్, రమేష్, ఖమ్మం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సి ఎం ఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువు లోగా పూర్తి చేయాలి





## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 1**

రైతు సంక్షేమంలో ప్రభుత్వం చేపట్టిన కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, రైస్ మిల్లుల నిర్వహకులు సి.ఎం.ఆర్. లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని హాజీపూర్ మండలంలోని ఎస్ ఆర్ ఎం రైస్ మిల్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు తో, గాయత్రి రైస్ మిల్ ను మండల తహసిల్దార్ పుష్పలత తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులు, గోదాములకు తరలించడం జరుగుతుందని తెలిపారు. రైస్ మిల్లుల కేటాయించిన ధాన్యం సి ఎం ఆర్ ప్రక్రియను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారుల సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలోని శ్రీరామ రైస్ మిల్ ను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం దండేపల్లి మండలంలోని జై యోగేశ్వర రైస్ మిల్, దండేపల్లి, కొర్విచెల్మ లలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను మండల తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్ లతో కలిసి పరిశీలించారు. కొనుగోలు ప్రక్రియను ఎలాంటి అవాంతరాలు లేకుండా పారదర్శకంగా, వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు త్రాగునీరు, నీడ సౌకర్యాలు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు, తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని గోదాములలో నిల్వ చేయాలని తెలిపారు. ధాన్యం నిల్వ, తరలింపులో ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిత సమయానికి అనుగుణంగా ధాన్యం ప్రక్రియను వేగవంతం చేయాలని, లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్టాఫ్ డయేరియా జూన్ 1 నుండి 15 వరకు అవగాహన కార్యక్రమం

**(వి,వెంకటేష్,ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) జూన్ 1**

మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ అనిత గారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో స్టాఫ్ డయేరియా కార్యక్రమంలో భాగంగా జూన్ 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు మొదటి ఫేసులో నిర్వహించడం అదేవిధంగా జూన్ 16వ తేదీ నుండి జూలై 31వ తేదీ వరకు రెండవ ఫేజులో ప్రతి గ్రామంలో ఓఆర్ఎస్ జింక్ డిపోలను ఏర్పాటు చేయడము అదేవిధంగా ప్రతి ఆశ ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి తిరిగి ఐదు సంవత్సరముల లోపు పిల్లల్ని గుర్తించి ప్రతి ఇంటిలో వారిసును అందుబాటులో ఉంచడమే ముఖ్యంగా ఈ సంవత్సరము జీరో చిన్నపిల్లల మరణాలను చేయడానికి డయేరియా బారిన పడకుండా తగు జాగ్రత్తలు తెలియజేయడము తల్లులకు గర్భవతులకు అవగాహన కలిగించడము అదేవిధంగా ప్రతి అంగన్వాడి ఆశా కార్యకర్తల దగ్గర అందుబాటులో ఓఆర్ఎస్ జింక్ ఉంచడం జాతీయ టీకాల కార్యక్రమంలో భాగంగా రోటా వైరస్ ను అందరికీ అందే విధంగా ఇప్పించడము చేతులు శుభ్రం చేయడము మరియు మంచి నీటిని తీసుకొనడం లాంటివి అవగాహన కలిగించడం జరుగుతుంది ముఖ్యంగా జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాలు స్లమ్ ఏరియాలో మైగ్రేట్ జనాభాతో ఉన్న ప్రాంతాలు అనాధ ఆశ్రమాలు పైన వైద్యులు వైద్య సిబ్బంది దృష్టి పెట్టాలని ఆదేశించినారు అతిసారము వలన శరీరంలో ఉన్న నీటి శాతం తగ్గిపోతుంది వెంటనే వారికి ప్రారంభించాలి. వారి ద్రావణాన్ని తయారు చేసే విధానం తెలియజేయాలి చేతులను శుభ్రంగా కడుక్కోవడం మరియు అవగాహన కలిగించాలి అతిసార వ్యాధి నుండి మీ పిల్లల్ని రక్షించుకోండి అనే నినాదంతో ముఖ్యంగా సబ్బు మరియు నీటి నీటితో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి శుభ్రమైన సురక్షితమైన తాగునీటిని ఉపయోగించాలి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి మొదటి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లి పాలు త్రాగించాలి అనుబంధం ఆహారము మరియు తగినంత పోషకాహారం ఇవ్వండి ఎల్లప్పుడూ మరుగుదొడ్డిలే ఉపయోగించాలి రోట వైరస్ మరియు తట్టుకు టీకాలు వేయించాలి. విటమిన్ ఏ సిరప్ ను రాగించండి దీనివల్ల మనము అతిసారం నుండి దూరం చేయవచ్చును ప్రతి విరోచనం తర్వాత ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాయించండి ఈ జాగ్రత్తలు తీసుకుంటే మన పిల్లలను అతిసార వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చును ప్రజలలో ఈ అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్,జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, డిపిఓ ప్రశాంతి,సుమన్, వసుమతి,రాజేష్,మరియు నీలిమ,దిశా కోఆర్డినేటర్ వారి సిబ్బంది సావిత్రి,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వరి కొయ్యకాళ్ల కాల్చివేత వల్ల రైతులకే నష్టం

**మంథని, జూన్ 01 (ప్రజాతీర్పు)**



వరి కొయ్యకాళ్లు కాల్చకుండా రైతుల్లో అవగాహన కల్పించాలని మంథని రెవెన్యూ డివిజన్ పరిధిలోని అధికారులకు సూచిస్తూ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా వరి కొయ్యకాళ్ల కాల్చివేతకు వ్యతిరేకంగా రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ మిశ్రా మాట్లాడుతూ... వరి కొయ్యకాళ్లు కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు భూమికి మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తాయని తెలిపారు. దీనివల్ల రైతులకు దీర్ఘకాలికంగా నష్టం వాటిల్లే అవకాశముందని పేర్కొన్నారు. కొయ్యకాళ్లు కాల్చే సమయంలో విద్యుత్ వైర్లు, స్టార్టర్లు, మోటార్ పంపులు దెబ్బతినే ప్రమాదం కూడా ఉందన్నారు. కొయ్యకాళ్లను కాల్చకుండా కల్టివేటర్‌తో కలియదున్ని నీరు పెట్టి సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా వేస్ట్ డీకంపోజర్ వాడితే 15 రోజుల్లో అవి కుళ్లిపోయి సేంద్రియ పదార్థంగా మారి భూమి సారాన్ని పెంచుతాయని వివరించారు. వ్యవసాయ అధికారి డాక్టర్ నవ్య మాట్లాడుతూ.. రైతులు కొయ్యకాళ్లను కాల్చకుండా సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ.. కొయ్యకాళ్లకు నిప్పు పెడితే రూపాయలు 5 వేల నుంచి రూ.25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎంపిడిఓ శ్రీజారెడ్డి మాట్లాడుతూ.. కొయ్యకాళ్ల కాల్చివేత కారణంగా మంటలు వ్యాపించి గ్రామ ప్రజలు, పశువులకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే మండలంలోని గ్రామ సర్పంచ్‌లు వరి కొయ్యకాళ్ల కాల్చివేతకు వ్యతిరేకంగా గ్రామ సభల్లో తీర్మానాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో నేల ఆరోగ్యం, 'కేతి బచావో అభియాన్' సేవ్ ఫార్మ్ క్యాంపెయిన్ అంశాలపై చర్చించారు. వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి 'కార్పొరేట్ కేర్ సెంటర్' ప్రతిపాదనను విరమించాలి

- యాజమాన్యానికి గోదావరి లోయ బొగ్గుగని కార్మిక యూనియన్ వినతి

**గోదావరిఖని, జూన్ 1 ( ప్రజా తీర్పు):**



గోదావరిఖనిలోని ఏరియా--1 ఆస్పత్రిలో ప్రతిపాదిత "సింగరేణి కార్పొరేట్ కేర్ సెంటర్" ఏర్పాటును విరమించుకోవాలని గోదావరి లోయ బొగ్గుగని కార్మిక యూనియన్ (ఐఎఫ్ టీయూ) సింగరేణి యాజమాన్యాన్ని కోరింది. ఈ మేరకు యూనియన్ నాయకులు సోమవారం చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో నాయకులు మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులకు ఏరియా ఆస్పత్రులు ఎన్నో సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏరియా--1 ఆస్పత్రిని "సింగరేణి కార్పొరేట్ కేర్ సెంటర్"గా మార్చే ప్రతిపాదన ఉద్యోగుల్లో, ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తోందన్నారు. కార్పొరేట్ కేర్ సెంటర్ పేరుతో వైద్య సేవలను ప్రైవేటీకరించే అవకాశం ఉందనే ఆందోళన కార్మికుల్లో నెలకొందని తెలిపారు. సింగరేణి ఆస్పత్రులు సంస్థ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాల ఆరోగ్య భద్రతకు కీలకమని, వాటి స్వరూపాన్ని దెబ్బతీసే చర్యలు చేపట్టరాదని కోరారు. అదేవిధంగా ఆస్పత్రుల్లో వైద్యులు, సిబ్బంది ఖాళీలను భర్తీ చేయడంతో పాటు ఆధునిక వైద్య పరికరాలు, అవసరమైన సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులు, పెన్షనర్లు, స్థానిక ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్పొరేట్ కేర్ సెంటర్‌కు సంబంధించి ఉద్యోగ సంఘాలు, ప్రజాప్రతినిధులు, ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని నిర్ణయం తీసుకోవాలని యాజమాన్యానికి సూచించారు. ఈ అంశంపై కార్మికుల ఆందోళనలను గౌరవించి తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ గౌరవాధ్యక్షులు ఆరెల్లి కిషన్, రాష్ట్ర అధ్యక్షుడు కె. విశ్వనాథ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సురేందర్ తదితరులు పాల్గొన్నారు




# మంథని గ్రంథాలయంలో వసతుల కొరతపై డివైఎఫ్ఐ ఆగ్రహం

- డిజిటల్ సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేయాలని డిమాండ్
- ఖాళీ పోస్టుల భర్తీ చేయకపోతే ముట్టడి చేస్తామని హెచ్చరిక

**మంథని, జూన్ 01 (ప్రజాతీర్పు)**



నిరుద్యోగ యువకుల కోసం త్వరలో రాష్ట్ర ప్రభుత్వం 6 వేల ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో, మంథని పట్టణంలోని గ్రంథాలయంలో పూర్తిగా వసతులు లేకపోవడం పట్ల డివైఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం మంథని గ్రంథాలయం శిథిలావస్థకు చేరుకుందని, నిరుద్యోగ యువతీ యువకులు చదువుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో వస్తే కూర్చోవడానికి కూడా సరైన స్థలం లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. గత సంవత్సరంలో ప్రజా సంఘాల నాయకులు గ్రంథాలయాన్ని సందర్శించి సమస్యలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆ సమయంలో కొన్ని సమస్యలు మాత్రమే పరిష్కరించారని, అందరికి అందుబాటులో ఉండే విధంగా డిజిటల్ సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అలాగే మంథని గ్రంథాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులను కూడా భర్తీ చేస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. మంత్రి మెప్పు కోసం గ్రంథాలయ చైర్మన్ నిరుద్యోగులకు ఉచిత హామీలు ఇచ్చారా అనే విమర్శలు యువతలో వినిపిస్తున్నాయని అన్నారు. వెంటనే మంథని గ్రంథాలయంలో ఖాళీ పోస్టులను భర్తీ చేసి, అన్ని వసతులతో కూడిన నూతన డిజిటల్ సెంట్రల్ లైబ్రరీ నిర్మాణం చేపట్టి నిరుద్యోగులకు , పాఠకులకు అందరికి అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుద్యోగ యువతను పెద్ద ఎత్తున కలుపుకొని జిల్లా గ్రంథాలయ చైర్మన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# "మాదిగల ఆత్మగౌరవానికి ప్రతీకగా బాబు జగ్జీవన్ రామ్ భవనం కేటాయించాలి

- ఎస్సీ వర్గీకరణకు అండగా నిలిచిన ఎమ్మెల్యే...

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) జూన్ 01**



జగిత్యాల జిల్లాలో అతిపెద్ద దళిత సామాజిక వర్గమైన మాదిగలకు ఇప్పటి వరకు ఆత్మగౌరవ సంఘ భవనం లేకపోవడం బాధాకరమని, మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ పేరుతో ఆత్మగౌరవ సంఘ భవనాన్ని కేటాయించాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు బొల్లారం దివాకర్ మాదిగ.ఆధ్వర్యంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ, దేశానికి విశిష్ట సేవలు అందించిన తొలి దళిత ఉప ప్రధాని, కేంద్ర మంత్రి, హరిత విప్లవానికి మార్గదర్శకుడు, రక్షణ మంత్రిగా సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ పేరును జగిత్యాల జిల్లాలో చిరస్థాయిగా నిలిపేందుకు ఆత్మగౌరవ సంఘ భవనాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరిగిన 30 సంవత్సరాల పోరాటం చారిత్రాత్మకమని, తెలంగాణ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు అనుకూలంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఓటు వేయడం పట్ల మాదిగ సమాజం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల నియోజకవర్గంలో మాదిగ సమాజానికి అండగా నిలుస్తున్న ప్రజాప్రతినిధిగా పేరుగాంచిన డా. సంజయ్ కుమార్ బాబు జగ్జీవన్ రామ్ ఆత్మగౌరవ సంఘ భవనాన్ని కేటాయించి మాదిగ సమాజం గుండెల్లో చిరస్థాయిగా నిలవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్పీఎస్ నాయకులకు సానుకూలంగా ఎమ్మెల్యే స్పందిస్తూ మంత్రి దృష్టికి తీసుకెళ్తానని న్యాయం జరిగేలాగా మహనీయులు .. బాబు జగ్జీవన్ రామ్ భవనాన్ని ఏర్పాటు చేసేలాగా చూస్తానని ఎమ్మార్పీఎస్ నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు దుమాల గంగారాం మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్ మాదిగ బొల్లె అనిల్ మాదిగ జిల్లా కార్యదర్శి సంగేపు ముత్తు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పడిగెల చంద్రయ్య మాదిగ దు మల గంగాధర్ మాదిగ మండల అధ్యక్షులు చెవుల మద్ది రమేష్ మాదిగ టౌన్ ఎం ఎస్ పి ఇన్చార్జ్ మారంపల్లి శంకర్ మాదిగ అంతర్గాం మాజీ సర్పంచ్ బోనగిరి నారాయణ రాజేష్ మాదిగ..మల్లేశం మాదిగ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఇద్దరి పై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) జూన్ 1**

రహీంఖాన్ పేట గ్రామంలో ఐకేపి సెంటర్ వీఓఏ పనిచేస్తున్న దొంతి పద్మ ఇంటి మీదకు రహీంఖాన్ పేట గ్రామానికే చెందిన ఏనుగుల నరేష్, అతని తండ్రి ఏనుగుల మల్లయ్య అను ఇద్దరు కలిసి వెళ్లి దొంతి పద్మను కులం పేరుతో దూశించి భర్త దొంతి మల్లయ్య ను మరియూ మరిది దొంతి సుధాకర్ ను ఇద్దరు చేతులతో కొట్టారని వారిపై అనగా ఏనుగుల నరేష్, ఏనుగుల మల్లయ్య లపైన ఎస్సి ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయడమైనదని ఇల్లంతకుంట ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలియజేసారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020